# గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 16, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు

గంగమ్మ ఒడికి చేరనున్న గణనాథులు

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

నగరంలో ట్రాఫిక్ నిబంధనలు

# నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి





**హన్మకొండ జిల్లా బ్యూరో- ప్రభాతవార్త:** నవరాత్రులు భక్తులచే పూజలందుకున్న గణనాథులు నేడు గంగమ్మ ఒడికి చేరనున్నారు. ఓరుగల్లు నగరంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నేడు గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లా యంత్రాంగం రెవిన్యూ అధికారులు, పోలీసు యంత్రాంగం అంతా వినాయక నిమజ్జనానికి గత రెండు రోజుల నుండి చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లను చేశారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద, మున్సిపల్ చైర్మన్‌తో పాటు, సీపీ అంబర్ కిషోర్‌ఝా నిమజ్జన గాట్లలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

2 లో..





2 లో..

# చేప...చేప... చెరువుకి ఎప్పుడోస్తావు.?

చేప పిల్లల పంపకం ఆలస్యంపై మత్స్యకారులు ఆందోళన

ఆలస్యం వలన దిగుబడి తగ్గుతోందని మత్స్యకారుల ఆవేదన

ఒకేసారి 100శాతం చేప పిల్లల పంపకం చేయాలని విజ్ఞప్తి

50శాతం చేప పిల్లలు అందజేస్తే తీసుకోమని మత్స్యకారులు ఆగ్రహం

ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుకలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్

**ములుగు జిల్లా ప్రభాతవార్త:** మన్యంలో మత్స్యకారుల జీవనోపాదికి అండగా నిలుస్తున్న రాయితీ చేప పిల్లల పంపిణీపై నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందా లేదా అనే దానిపై మత్స్యకారులతో పాటు అధికార వర్గాలలోను కొద్దిరోజుల క్రితం వరకు ఆందోళన వ్యక్తం అయింది. వర్షాకాలం ప్రారంభమై నెలలు గడుస్తున్న ఎటువంటి ఆదేశాలు ఇవ్వకపోవడంతో ఈ పథకం అమలు అనుమానమే అనే సందేహాలు ఇంతకాలం వ్యక్తం అయ్యాయి. ఈ అపోహలకు తెరదించుతూ 100శాతం రాయితీతో చేప పిల్లల సీడ్ పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.

## మెడికల్ కళాశాల నిర్మాణంతో విద్యా కేంద్రంగా



# విలసిల్లనున్న నర్సంపేట

### 19న ప్రారంభోత్సవానికి హాజరుకానున్న మంత్రులు

**నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే చారిత్రాత్మక పరంగా, రాజకీయ పరంగా గొప్ప నేపథ్యం కలిగిన నర్సంపేటలో వైద్య కళాశాల ఏర్పాటుతో విద్యా కేంద్రంగా విలసిల్లనున్నది. ఇప్పటికే విద్యాకేంద్రంగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న నర్సంపేటకు గత ప్రభుత్వ పాలనలో మెడికల్ కళాశాల మంజూరి కావడం జరిగింది. పనులను పూర్తి చేసుకొని 19న సంబంధిత మంత్రులతో ప్రారంభోత్సవానికి సిద్ధం అయింది. కళాశాల ఏర్పాటుకు అనుసందానంగా జిల్లా ఆసుపత్రిని కూడా ప్రారంభించుకోవడం ఎంతో హర్షనీయమని నర్సంపేట ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నర్సింగల్ కళాశాల కూడా మంజూరి కావడంతో విద్యార్థుల్లో ఎక్కడ లేని ఆనందం వెల్లివిరుస్తుంది.

16లో..

## గణపతి శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్



**మహబూబాబాద్, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** జిల్లాలో నేడు జరుగబోయే గణపతి నిమజ్జనం సందర్భంగా శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆదివారం ఎస్పి మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ నియమాలు కచ్చితంగా పాటించాలన్నారు.

16లో..

# నేడే గణేష్ నిమజ్జనం

మొదటి పేజీ తరువాయి

నగరంలో ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సీపీ నగర ప్రజలకు సూచించారు. ఎలాంటి అవాంచనీయన సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రమాదాలు జగరకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లు, నగర సీపీ అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అధికారులు, మున్సిపల్ శాఖ అధికారులు కూడా అధికారులతో పాటు జిల్లా యంత్రాంగమంతా నేడు మధ్యాహ్నం నుంచి జరుగబోయే నిమజ్జన కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని గత రెండు మూడు రోజుల నుండి చెరువుల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమే కాకుండా లైటింగ్ భారీ క్రేన్‌లను ఏర్పాటు చేశారు. నగరంలోని పద్మాక్షమ్మ గుట్ట వడ్డెపల్లి చెరువు, చిన్న వడ్డెపల్లి చెరువు, రంగాయచెరువు, భద్రకాళి చెరువు సమీపాన గల ఉర్సు గుట్ట చెరువు, నగర శివారు ప్రాంతాలలోని చెరువుల వద్ద నిమజ్జనానికి అధికార యంత్రాంగంతో పాటు పోలీస్ శాఖ గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. కాగా ఖిలా వరంగల్ కోట చెరువులో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు గణేష్ విగ్రహాల నిమజ్జనం నిషేదించడం జరిగిందని కలెక్టర్ సత్యశారదా తెలిపారు. బెస్తం చెరువు, ఉర్సు రంగసముద్రంచెరువు, అగర్తల చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లను కలెక్టర్లు పరిశీలించారు. గత నవరాత్రులు అన్నదానాలతో వినాయక భక్తమండలి యువజన సంఘాల ఆధ్వర్యంలో అనేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రిబవళ్లు విద్యార్థులు చేసినటువంటి జానపద కళాకారులు చేసినటువంటి పలు కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. ఏదనికైనా అత్యంత భక్తి శ్రద్ధలతో ముందు వినాయకున్ని పూజించే ప్రజలు అత్యంత తొమ్మిది రోజులుగా వినాయక చవితి పూజల్లో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఓరుగల్లు నగర వాసులు, వినాయక చవితి ఉత్సవాలు జరుపుకున్నారు. నగరంలోని వాడ వాడన ఏర్పాటు చేసిన గణనాథుని నవరాత్రుల వేడుకలు మండపాల వద్ద గత తొమ్మిది రోజులుగా జోరుగా కొనసాగాయి. నేడు డప్పు చప్పుళ్లతో వాయిద్యాలతో నృత్యాలతో యువతులు, యువకులు, ర్యాలీగా, పెద్ద ఎత్తున ర్యాలీగా గణనాథులను కొలనుల వద్దకు, చెరువుల వద్దకు తీసుకెళ్లనున్నారు.

# చేప...చేప... చెరువుకి ఎప్పుడొస్తావు.?

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు టెండర్ల ప్రక్రియ నిర్వహించి చేప పిల్లల సీడ్ పంపకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి మత్స్యకారుల అపోహలకు కొంత తెరదింపింది. కానీ ముందస్తుగా 50శాతం చేప పిల్లలను పంపిణీ చేస్తారని ఎప్పుడు పంపిణీ చేస్తారో అనే సమయంపై స్పష్టత లేకపోవడంతో మత్స్యకారుల అయోమయంలో ఉన్నారు.

**- 1కోటి 57లక్షల చేప పిల్లల సీడ్స్ పంపకం-**

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలో 493 ఎంపిక చేసిన జలశయాల్లో 1కోటి 57లక్షల 18వేల 926 చేప పిల్లల సీడ్స్ వదిలేలా మత్స్యశాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందులో లక్నవరం సరస్సు, రామప్ప రిజర్వాయర్, సమ్మక్క సాగరం ప్రాజెక్టు, పాలెం వాగు ప్రాజెక్టు, గుండ్ల వాగు ప్రాజెక్టు, నరసింహసాగర్ ప్రాజెక్టు వంటి వాటిల్లో 80ఎంఎం నుంచి 100ఎంఎం సైజు గల 69,68,778 లక్షల చేప పిల్లలను వదిలేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ చేప పిల్ల ధర ఒక్కొక్కదాని 1రూపాయి 68పైసలుగా ధర నిర్ణయించారు. అలాగే చెరువులలో 35ఎంఎం నుండి 40ఎంఎం సైజు గల 87,50,148లక్ష చేప పిల్లలు వదలాలని నిర్ణయించారు. వీటికి 63పైసలు చొప్పున చెల్లించేలా ధర ఖరారు చేశారు. అయితే ఈ సారి టెండర్లు ఆలస్యం కావడంతో జలశయాల్లో చేప పిల్లలు వేసే గడువు ఇప్పటికే మించిపోయింది. 2023-24 సంవత్సరం 1కోటి 57లక్షల చేప పిల్లల సీడ్స్ జలాశయాల్లో వదలగా 6200 టన్నుల దిగుబడి వచ్చి మత్స్యకారులు 62కోట్ల రూపాయలు వ్యాపారం చేసినట్లు అధికారులు తెలియజేశారు.

**మత్స్యకారులకు చేప పిల్లలు రెండు విడతలలో కాకుండా 100శాతం ఒకేసారి పంపిణీ చేయాలి**

**మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు : సాదు రఘు (ములుగు జిల్లా) -**



జిల్లాలోని చేప పిల్లల పంపిణీ ఇప్పటికే చాలా ఆలస్యం జరిగింది. జులై నెల, ఆగస్టు మొదటి వారం వరకు మత్స్యకారులకు చేప పిల్లలు అందజేస్తే దిగుబడి, అధికంగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ సెప్టెంబర్ నెలలో కూడా చేప పిల్లల పంపిణీ ఎప్పుడు పంపిణీ చేస్తారో తెలియక మత్స్యకారులు సందిగ్ధంలో ఉన్నారు. ఉచితంగా వేసే ఈ చేప పిల్లలు మత్స్యకారుల జీవనోపాదికి మార్గంగా నిలుస్తుంది. ఈ సమయానికి జలశయాలలో చేప పిల్లలు వదిలి ఉంటే ప్రస్తుత వర్షాలకు చేరిన బురదమట్టితో కూడిన నీటితో చేప పిల్లలకు ఆహార లభ్యత ఉంటుంది. నీరు తేటగా మారిన తర్వాత వాటికి ఆహార కొరత ఏర్పడుతుంది. ఆలస్యంగా చేప పిల్లలు వదిలితే అవి పెరిగే సమయానికి మార్చి నుంచి దంచి కొట్టే ఎండలతో జలశయాల్లో నీరు ఇంకి పోతాయి. ఫలితంగా వాటి ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పాలకులు స్పందించి త్వరగా చేప పిల్లలను విడుదల చేయాలి. అంతే కాకుండా 2017 నుండి 30 మంది వరకు ప్రమాదవశాత్తు మత్స్యకారులు చెరువులో పడి మృతి చెందారు. ఇంతవరకు వారికి ఎక్స్‌గ్రేషియా అందలేదు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందజేసి ఆ మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి. మత్స్యకారులకు చేప పిల్లలు రెండు విడతలలో కాకుండా కూడా 100శాతం ఒకేసారి పంపిణీ చేయాలి. లేని పక్షంలో చేప పిల్లలను స్వీకరించడానికి సుముఖంగా లేము. చేప పిల్లలు కాకుండా మత్స్యకారులకు నగదు బదిలీ చేయాలి. జిల్లాకు మత్స్యశాఖ అధికారిని తక్షణమే నియమించాలి.

**ములుగు జిల్లా వివరాలు...**

| | |
|---|---|
| మత్స్యకార సహకార సంఘాలు | 50 |
| సహకార సంఘాల్లోని సభ్యులు | 4426 |
| రిజర్వాయర్లు, చెరువులు | 493 |
| పంపిణీ చేసే చేప పిల్లల సంఖ్య | 1కోటి 57లక్షల 18వేల 926 |
| పంపిణీ చేసే చేప పిల్లల విలువ | 1కోటి73లక్షల 14వేల 228 |

**మత్స్యకారుల అభివృద్ధికి అండగా ఉన్నాం - అవినాష్ జిల్లా మత్స్యశాఖ అధికారి (ములుగు జిల్లా)**



మత్స్యకారుల అభివృద్ధికి అండగా నిలువాలనే ఉద్దేశ్యంతో గతంలో మాదిరిగానే 100శాతం రాయితీపై చేప పిల్లలను జలశయాలలో వదలాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటి సరఫరాకు సంబంధించి టెండర్ ప్రక్రియ ముగిసింది. డైరెక్టర్ ఆఫ్ ఫిషరీష్ వారు చేప పిల్లల విడుదల చేసే తేది ప్రకటించలేదు. జిల్లాలో చేప పిల్లల పంపిణీ తేది ఇంకా నిర్ణయించలేదు. టెండర్ ప్రక్రియ పూర్తయింది. 1కోటి 57లక్షల చేప పిల్లల సీడ్స్ అందజేసే ప్రక్రియలో ముందుగా 50శాతం అంటే సుమారు 75లక్షల చేప పిల్లల పంపిణీకి టెండర్ ద్వారా సిద్ధంగా ఉన్నారు. వారు సకాలంలో అందజేస్తే మిగిలిన 50శాతం చేప పిల్లల పంపిణీ కూడా వారే చేయాలి. లేని పక్షంలో పక్క జిల్లాల నుండి చేప పిల్లలను పంపిణీ చేసి లక్ష్యం పూర్తి చేస్తాం....

## గణపతి నిమజ్జనాల నిశ్శబ్ద వాతావరణంలో జరుపుకోవాలి : అంబాల రాజ్ కుమార్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండలం ఇందనగర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనాన్ని మండల ప్రజలు యూత్ యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాన్ని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఈ సందర్భంగా రాజ్ కుమార్ అన్నారు. అదేవిధంగా మండల ప్రజలు, స్థానికులు ఏర్పాటు చేసుకొని నిమజ్జనాన్ని డీజే సప్పులు కాకుండా నిశ్శబ్ద వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొని నిశ్శబ్దంగా గణేష్ నిమజ్జనాన్ని ఏర్పాటు చేసు కోవాలని సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు సుందర నరేష్, ఉపాధ్యక్షులు గొర్రె శ్రీకాంత్, మిట్టపల్లి దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## యువత గణేష్ నిమజ్జనాన్ని నిశ్శబ్ద వాతావరణములో జరుపుకోవాలి

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మెంబర్ కమల బాయి



ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మెంబర్ గుగులోత్ కమలబాయి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా మండల ప్రజలు గణేష్ నిమజ్జనాన్ని సుఖశాంతులతో జరుపుకొని డీజే సప్పులు కాకుండా భగవంతుని ఆశీస్సులతో నిశ్శబ్దంగా నిశ్శబ్ద వాతావరణంలో నిమజ్జనాలను ఏర్పాటు చేసుకోవాలని మండల ప్రజలకు, యూత్ నాయకులకు, యువజన సంఘాలకు నేషనల్ హ్యూమన్ రైట్ కౌన్సిల్ సభ్యురాలు కమల భాయ్ సందర్భంగా విలేకరుల సమావేశంలో పత్రిక ద్వారా ప్రజలకు తెలియజేశారు.

## దామెరలో వరంగల్ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా క్యాంప్ ఏర్పాటు

హాజరైన డాక్టర్ ఏ.నర్సింహారెడ్డి



ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండలంలోని దామెర గ్రామంలో ఆదివారం వరంగల్ హాస్పిటల్స్ వారిచే గ్రామపంచాయతీ ఆవరణ ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చెయ్యగా క్యాంపుకు డాక్టర్ రాందేవ్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ నరసింహా రెడ్డి, జనరల్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ బి.యాకోబ్, ఎమ్మెస్ ఆర్థోపెడిక్ డాక్టర్ జి.వేణుగోపాల్, ఫిజిషియన్ డాక్టర్లచే ఆదివారం మెగా క్యాంపు నిర్వహించగా దాదాపు వెయ్యి మంది పేషెంట్లకు ఉచిత ఓపీలు చూసి వారికి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.

## గ్రామాల్లో అన్నదానాల సందడి



చెన్నారావుపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివారం మహాన్నదాన కార్యక్రమాల సందడి నెలకొంది. గణపతి నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని గ్రామాల్లో వాడవాడనా ఎక్కడ చూసినా అన్నదానాలు చేపట్టారు. నిమజ్జనం చేసే సమయం రావడంతో అన్నదాన కార్యక్రమాలు ఊపందుకున్నాయి. తొమ్మిది రోజుల అనంతరం గణనాథులను నేడు చెరువుల్లో నిమజ్జనం చేయనున్నారు. దీంతో దాతలు ముందుకు వచ్చి మహాఅన్నదానాలు నిర్వహించడంతో ప్రజలు అధిక సంఖ్యలో రాగా ఎక్కడ చూసినా ఇదే సందడి కనిపించింది. అలాగే గణనాథులను భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా పాపయ్యపేట గ్రామంలో మోతుకూరి రాధా, రాఘవులు, ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండల కేంద్రం చెన్నారావుపేట పలు అన్నదానాలకు ఎస్ఐ రాజేష్‌రెడ్డి పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు.

# బెస్తగుంపులో రైతు దారుణ హత్య

**బీరెల్లికి వెళ్తుండగా మార్గ మధ్యలో దుర్ఘటన**

**రైతును కొట్టి చంపిన అగంతకుడు**

**హంతకుడిపై మండిపడిన దామరవాయి గ్రామస్తులు**

**అమాయకుడిని కొట్టి చంపాడని అందరూ ఆగ్రహం**

**నింధితుడిని పట్టుకెళ్లిన పోలీసులు**

*మేడారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*



పిచ్చోడి చేతిలో రాయి. వాడు ఎటువైపు విసిరేది తెలియదు. అనే చందంగా రైతును కొట్టి దారుణంగా కొట్టి హత్య చేసిన ఉదంతం కలకలం రేపింది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం, కాటాపురం సమీపంలోని బెస్తగుంపు శివారులో చెట్టు కింద మతి స్థిమితం లేని ఓ యువకుడు ఉంటున్నాడు. ఇసుక లారీలపై పని చేస్తున్న ఆ యువకుడు మతి స్థిమితం కోల్పోయి గ్రామాల్లో తిరుగుతూ బెస్తగుంపుకు వచ్చాడు. ఆకలి అయితే ఇంటికి ఒక రోజున అన్నం అడుక్కొని తిని ఆకలి తీర్చుకుంటాడు. బెస్తగుంపు శివారు రోడ్డు పక్కనే చెట్టు కింద ఉండేది. ఉద్రేకం వచ్చినప్పుడల్లా కట్టెలతో రోడ్డు వెంట వెళ్లేవారందరినీ గెదుముతూ అందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ఇది మామూలే అనుకొని ఆ పిచ్చోడిని ఎవరూ పట్టించుకునే వారు కాదు. దామరవాయికి చెందిన మోరె భిక్షపతి అనే రైతు బీరెల్లిలో మిర్చి పంటను సాగు చేస్తున్నాడు.

**బీరెల్లి వెళ్లేందుకు పయణమై ... పిచ్చోడి చేతిలో హతమై :** మిర్చి పంటను చూసి వచ్చేందుకు భిక్షపతి బీరెల్లి వెళ్లేందుకు పయణమైనాడు. బైక్ పై వస్తుండగా బెస్తగుంపు శివారులోకి రాగానే ఉన్నట్లుండి పక్కన చెట్టు కింద ఉన్నటువంటి యువకుడు కర్రతో భిక్షపతి తలపై కొట్టాడు. రోడ్డు మీద పడిన భిక్షపతి తల పగిలి రక్తం మడుగులో కొట్టుమిట్టాడుతున్నాడు అంతటితో దగ్గరికి వెళ్లి కర్రతో తలను నుజ్జునుజ్జుగా చితక పొడిచాడు. చనిపోయాడాని గ్రహించి పక్కకు వెళ్లినట్లు తెలిసింది. దామరవాయికి బైక్‌పై వెళ్తున్న మరొక వ్యక్తి ఈ సంఘటన చూసి గ్రామంలో తెలిపారు. కోపోద్రిక్తులైన గ్రామస్తులు సంఘటనా స్థలానికి వచ్చారు. అంగతకుడిని రెండు మూడు దెబ్బలు కొట్టి వారు చేయి చేసుకుంటే బాగుండని పోలీసులకు సమాచారం తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా గ్రామస్తులంతా క్షతగాత్రుడికి ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించిందని తెలియజేడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించగా మృతి చెందాడు. మృతుడి భిక్షపతికి (50). ఆయనకు భార్య, ఇద్దరు ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామంలోనే కాకుండా చుట్టు ప్రక్కల అందరిలోనూ భిక్షపతి కుటుంబం అంటే మంచి పేరుంది. రైతులు అందరూ ఆయనను అభిమానించేవారు. ఇటీవల జరిగిన కుమారుడి పుట్టిన రోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందరికి నోట్లో నాలుకలా మెదిలేవాడు. అన్ని గ్రామాల్లో ఈ సంఘటన దావణంలా వ్యాపించింది. అన్ని వర్గాల ప్రజలు కంట తడి పెట్టారు. బీరెల్లిలో నాలుగు సంవత్సరాలుగా మిర్చి పంటను సాగు చేస్తూ కాయాకష్టం చేస్తున్నాడు. ఇద్దరు కుమారులను చదివిస్తూ ప్రయోజకులను చేయాలనే ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు భిక్షపతి. తండ్రికి తగిన విధంగానే కుమారులు మెదులుతూ చదవులతో పాటు ఇంటి పనుల్లో చేదోడువాదోడుగా నిలిచేవారు. కాటాపూర్‌తో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో సైతం ఈ విషయాన్ని చర్చించుకుంటున్నారు. రోడ్ల వెంబడి, ప్రధాన కూడళ్లలో చార్చనీయంశంగా మారింది.

## నేరాలు-దారుణాలు

## ఉరివేసుకొని యువతి బలవన్మరణం

*మరిపెడ,సెప్టెంబర్15,ప్రభాతవార్త:*



తన వివాహానికి డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక యువతి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మరిపెడ మున్సిపాలికేంద్రంలోని 9వ వార్డులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక అధనపు ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటి కేంద్రానికి చెందిన మదెబోయిన తులసి(19) తల్లితో కలసి స్థానికంగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొంతకాలం క్రితం తండ్రి మరణించడంతో ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్న క్రమంలో తులసికి వివాహం కుదరడంతో తన వివాహానికి డబ్బులు లేక మనస్థాపానికి గురై తులసి రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని బలన్మరణానికి పాల్పడింది. తల్లి స్వాతి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీస్ స్టేషన్ ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం

*చిన్నగూడూరు,సెప్టెంబర్15,ప్రభాతవార్త*



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన గంగరబోయిన వెంకన్న అదే గ్రామానికి చెందిన గంగరబోయిన వీరన్నకు చెందిన సాగుభూమిని రూ.16.60లక్షలకు కొనుగోలు చేయడం జరిగింది. ఒప్పందం ప్రకారం మొదటగా కొంత బయానగా చెల్లించాడు. తర్వాత చెల్లించాల్సిన వాయిదా సంక్రాంతికి ఉండగా సదరు భూమి విక్రయించిన వ్యక్తి తనకు అప్పులు ఎక్కువ అయ్యాయని వెంటనే డబ్బులు చెల్లించాలని అనడంతో గ్రామంలో పెద్దమనషుల మద్య పంచాయతీ నిర్వహించారు. ఈ పంచాయతీలో వారు ముందుగా డబ్బులు చెల్లించాలనడంతో సదరు వ్యక్తి నా దగ్గర ఇప్పుడు డబ్బులు లేవని పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయడానికి వెళ్లగా స్థానిక ఎస్సై కూడా వాయిదాలకు ముందే డబ్బులు చెల్లించాలని అనడంతో పోలీస్ స్టేషన్‌లో కూడా తమకు న్యాయం జరుగలేదని మనస్తాపం చెందిన వెంకన్న భార్య హైమ పోలీస్ స్టేషన్‌లోనే పురుగుల మందు త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వెంటనే సదరు మహిళను మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

## రేషన్ బియ్యం పట్టివేత

*దేవరుప్పుల, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం పెద్దమడూరులో ఆదివారం చెరుకు నరసింహులు తండ్రి రవి ఇంట్లో 15క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టుకుని వారిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేయడం కానీ, తరలించడం కానీ చేసినట్లయితే వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్ల యాకేష్, కుమారస్వామి, మసూద్, అశోక్ పాల్గొన్నారు.

## శ్రీ సాయికాలనీ గణపతి ఉత్సవ కమిటీకి ఉత్తమ నిర్వహణ అవార్డు

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*

గుండ్ల సింగారంలోని శ్రీసాయి కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీకి గణేష్ నవరాత్రి ఉత్సవాలు సక్రమంగా నిర్వహించినందుకు గణపతి నవరాత్రి ఉత్సవ సమితి వరంగల్ మహానగరం శాఖ వారు ఉత్తమ అవార్డను ఆదివారం అందచేశారు. కాలనీవాసులు మహేందర్, వంశీ, రఘు, రాజేష్, అజిత్, రాజేష్, రాము, శ్రీనివాస్, ఇండియన్ యూత్ అసోసియేషన్ శ్రీసాయి కాలనీ సంఘం బాధ్యులు వంశీ, విష్ణు, పవన్, సాయి, సాయినితిన్, మణికంఠ, నందు,గణేష్, వినీత్ పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక జ్యోతిష్యుల సమ్మేళనానికి శ్రవణ్ శాస్త్రికి ఆహ్వానం

*నెక్కొండ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



తమిళ నాడులోని తిరువన్నామలైలో ఈ నెల 22న జరిగే అంతర్జాతీయ హిందూ దేవాలయాల ఆధ్యాత్మిక జ్యోతిష్యుల సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రికి ఆహ్వానం అందించిన రెండవ అంతర్జాతీయ హిందూ దేవాలయాలు ఆధ్యాత్మిక జ్యోతిష్యుల ఆధ్యాత్మిక జ్యోతిష్య శాఖాధిపతుల, సమ్మేళనంలో దేశంలోని పలు ప్రాంతాల నుంచి వేద జ్యోతిష, వాస్తు పండితులు హాజరవుతున్నారన్నారు. వేద, ఆధ్యాత్మిక జ్యోతిష విభాగంలో తనకు కూడా ఈ సమ్మేళనంలో పాల్గొనే అవకాశం దక్కడం సంతోషంగా ఉందని ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఇండియన్ స్పిరిచువల్ వేదిక ఆస్ట్రాలజీకల్ అండ్ వాస్తు రిసర్చ్ సెంటర్ ఇంటర్నేషనల్ టెంపుల్స్ స్పిరిచువల్ ఆస్ట్రాలజర్స్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ నృసింహ ఉపాసకులు డా.విశ్వనాథన్ నుంచి ఆహ్వానం అందినట్లు శ్రవణ్‌శాస్త్రి తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ ప్రొఫెషనల్ ఆస్ట్రాలజీ పూర్తి చేసి వేద జ్యోతిషంలో సేవలు అందిస్తున్న తనకు ఈ సంవత్సరం అంతర్జాతీయ సమ్మేళనంలో పాల్గొనే అకవృాశం రావడం ఇది రెండవ సారి అన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటికే హైదరాబాద్, డిల్లీ సదస్సులకు హాజరయ్యానన్నారు. సనాతన భారతీయ సంప్రదాయంలో వేద జ్యోతిషం ఎన్నో సమస్యలకు పరిష్కారం చూసిఉత్తున్నదని, జాతీయ సమ్మేళనాలలో మరిన్ని తాజా అంశాలపై ఈ సమ్మేళనంలో నిష్టాతులైన జ్యోతిష పండితుల నడుమ చర్చించే అవకాశం ఉంటుందన్నారు. ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహిత, జ్యోతిష వాస్తు బ్రహ్మ బిరుదాంకితులు శ్రవణ్ శాస్త్రి తెలిపారు.

## అమరవీరుల త్యాగాలను మరువలేము

*దుగ్గొండి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

తెలంగాణ రైతాంగ సాయుద పోరాటాల వీరుల త్యాగాలను వృదా కానివ్వమని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో ఆదివారం రైతాంగ సాయుద పోరాట వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుద పోరాటాల స్పూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామన్నారు. సాయుద పోరాట ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహ్మద్ రాజేసాహెబ్, గటిక కోటేశ్వర్, భాస్కర్, సుధాకర్, చేరాలు, ఐలోని, సాంబయ్య, యాకుబ్, కొమురయ్య, సుధాకర్, మొగిళి తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జంనలో పాల్గొనాలి: ఎస్ఐ

*నెక్కొండ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



నిమజ్జన సమయంలో భక్తులు జాగ్రత్తలు పాటిస్తూ భక్తి శ్రద్దలతో వినాయక నిమజ్జనం చేయాలని నెక్కొండ ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నిమజ్జనానికి వెళ్లే ముందు పైన కరెంటు వైర్లను తప్పక చూసుకోవాలని, మధ్యం సేవించి విగ్రహాలు తీసుకెళ్లే వాహనాలను నడపకూడదని, నిమ్జనం చేసే చోట విగ్రహాన్ని అక్కడ ఉన్న సిబ్బంది అనగా పోలీస్, రెవిన్యూ, పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్, విద్యుత్ తగిన సూచనలను పాటిస్తూ నిమజ్జనం చేయాలన్నారు. అదేవిధంగా ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా శాంతియుతంగా నిమజ్జనం చేయవలసిందిగా కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



మండలంలోని లింగగిరి గ్రామంలో మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన కుక్కల ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. కాగా గ్రామ పార్టీ అధ్యక్షులు చిందం కుమార్ సమక్షంలో 11600 రూపాయలు వారి కుటుంబానికి అందించారు. అలాగే యువనాయకుడు మాదారపు చరణ్ కుమార్ 50 కేజీల బియ్యాన్ని అందించారు. కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు చంద్రయ్య, గణేష్, ఓరుగంటి ప్రభాకర్, పసునూరి ప్రణయ్, యూత్ మంద చిన్న సోమయ్య, తాడెం ప్రభాకర్, తాడెం రామచంద్రు, కుక్కల అశోక్, మల్లం వేణు, బూడిద చిన్న వెంకన్న, బూపెల్లి ప్రసాద్, జక్కుల సల్మాన్, దాసరి చిన్న కట్టయ్య, కాటా రాజు, బూడిద పెద్ద వెంకన్న, మంద వేణు, రాకం వెంకటేశ్వర్లు(కారోబార్, చీకటి చిన్నరాజు, రాయరాకుల యాకంతం తదితరులు ఉన్నారు.

# ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తి లక్ష్మారెడ్డి

**-కల్మషంలేని మనస్సు కలిగిన గొప్ప నాయకుడు**

**-లక్ష్మారెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తా**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**-బొమ్మాపూర్‌లో లక్ష్మారెడ్డి విగ్రహ ఆవిష్కరణ**



*మహదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

నిత్యం ప్రజల కోసం ఆలోచన చేసే వారికి తనవంతు సేవలు అందించి ప్రజల హృదయాల్లో నిలిచిన గొప్ప వ్యక్తి స్వర్గీయ బండం లక్ష్మారెడ్డి అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ స్వర్గీయ బండం లక్ష్మారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి లక్ష్మారెడ్డి విగ్రహన్ని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..బండం లోఆ్మరెడ్డిలాంటి నాయకుడు ఎక్కడా దొరుకడని అన్నారు. ఆనాడు మల్లారం గ్రామానికి చెందిన మల్హార్‌రావు ఈనాడు బొమ్మాపూర్‌కు చెందిన లక్ష్మారెడ్డినే చూస్తున్నానని, తన చిన్నతనంలో మల్హార్‌రావు చనిపోతే అనేక మంది తమ ఇండ్లలో మల్హార్‌రావు ఫోటో పెట్టుకున్నారని, అంత గొపంప నాయకుడని ఆయన కొనియాడారు. ఈనాడు సైతం గ్రామస్థులు బండం లక్ష్మారెడ్డిని మృదయాల్లో దాచుకున్నారని అన్నారు. తొమ్మిదేండ్ల పాటు అధికార పార్టీలఅట ఉన్నాడని, ఏనాడు ఆయన ముఖంలో కోసం, ఆవేశం చూడలేదన్నారు. తొమ్మిదేండ్లు ఆయనతో నడిచిన తాను అనేక విషయాలను నేర్చుకున్నానని అన్నారు. కల్మషం లేని మనస్సు కల్గిన నాయకుడు లక్ష్మారెడ్డి అని, అధికార పార్టీలో ఉంటూ ఏసమస్య అయినా పరిష్కారం కాకపోతే ప్రజలు కోపగించుకున్నా ఏనాడు ఆవేశపడలేదన్నారు. లక్ష్మారెడ్డి విగ్రహం ఏర్పాటు కోసం గ్రామస్థులంతా సమిష్టిగా ఎంతో కృషి చేశారని, ప్రజల సహకరాంతోనే ఈనాడు విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. లక్ష్మారెడ్డి గురించి తెలుసుకోవడం, ఆయన ఆశయాలు, ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఆలోచనతోనే విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. లక్ష్మారెడ్డి కుటుంబానికి అండగా నిలిచి ఏ అవకాశం వచ్చినా వారిని గొప్పస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, కాళేశ్వరం మాజీ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత-మోహన్ రెడ్డి, వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రగుంటపల్లి గణపతి వద్ద అన్నప్రసాద వితరణ

*కాటారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని ఎర్రగుంటపల్లిలో జరిగిన అన్న ప్రసాద కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు పవిత్రం శ్రీనివాస్ నవరాత్రి ఉత్సవాలకు రాగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు గౌరోజు శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా సరస్వతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పిల్లలకు బుక్కులు, పెన్నులను బహుకరించారు. కార్యక్రమంలో భక్తులు, ఎర్రగుంటపల్లి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు అండ

*పాలకుర్తి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*



మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన దయ్యాల రాములు ఇటీవల అనా రోగ్యంతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి 25కిలోల బియ్యం, కూరగాయాలు, నిత్యావసర సరుకులను అమ్మచారిటబుల్ ట్రస్టు చైర్మన్‌యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ అందచేశారు. కార్యక్రమానికి సహకరించిన చీదర ప్రశాంక్ జన్మదినం సందర్భంగా ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్టు ప్రతినిధులు కుమారస్వామి, మల్లేశ్, యాకయ్య పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న ఆదర్శనగర్ కాలనీ మహిళలు

**-ఆదర్శనగర్ కాలనీ గణపతి ఆధ్వర్యంలో అన్నదానం**

**-అన్నదానంలో సమిష్టిగా వడ్డించిన ఆదర్శనగర్ కాలనీ మహిళలు**

*కాటారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో ప్రతిష్ఠించిన గణపతి వద్ద అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ప్రతి రోజు తీరొక నైవేద్యాలను గణపతి దేవునికి సమర్పించారు. పూలు, పండ్లు ఇతర సామాగ్రితో ఆదిదేవున్ని అలంకరించి పురోహితులు నిఖిల్ ఆధ్వర్యంలో మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు గణపతి వద్ద పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆది దేవున్ని ప్రతిష్టించిన నాటి నుండి నవరాత్రుల్లో భాగంగా ఆదర్శనగర్ కాలనీ వాసులు సమన్వయంతో కలిసి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదర్శనగర్ కాలనీ వాసులు ఇతరులకు ఇలాంటి కార్యక్రమాలతో ఆదర్శవంతంగా నిలుస్తున్నారు. ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సమిష్టి కలయికతో కూరగాయలు కోయడంతో ప్రారంభించి మొత్తం వంటలను వండి వడ్డించారు. కార్యక్రమంలో ఆదర్శనగర్ కాలనీ వాసులు, భక్తులు, మహిళలు, పాల్గొన్నారు.

## వేతనం కోత పట్ల తీవ్ర వ్యతిరేకత

*భూపాలపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త*



వరద బాధితుల కోసం సింగరేణి కార్మికుల వేతనాల నుండి ఒక రోజు వేతనం కోత విధించటం పట్ల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు కామెర గట్టయ్య వెల్లడించారు. భూపాలపల్లి పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అతివృష్టి, అనావృష్టి పేరిట సింగరేణి కార్మికుల ఒక్క రోజు వేతన మస్టర్‌ను కోత విదిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుందన్నారు. కార్మికుల అనుమతి లేకుండా వారి వేతనాల నుండి కోత విధించి అందజేయాలని నిర్ణయించటం పట్ల తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. నాయకులు నామాల శ్రీనివాస్, శ్రీధర్, లింగన్న పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హార్‌రావు, మహాముత్తారం**

## గణపతి వద్ద ఘనంగా దీపోత్సవం

*కాటారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



కాటారం మండల పరిధిలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ గంగారం ఎక్స్ రోడ్ గణపతి వద్ద ఘనంగా మహిళలు దీఫోత్సవ కార్యక్రమా ఘనంగా నిర్వహించారు. గోధుమ పిండితో తయారు చేసిన ప్రతిమలను స్వస్తిక్ ఓం శివలింగం ఆకారంతో క్రమపద్ధతిలో పేర్చి అందులో నూనె వత్తులు వేసి ఎక్స్‌రోడ్ గ్రామం మహిళలు అందరూ వెలిగించారు. రోజు వారీగా ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ సందడిగా ఉన్నారు. ప్రజల్లో భక్తి భావాలు పెరిగాయని దీంతో క్రమశిక్షణ కలిగి పిల్లలను పైచదువులకు పట్టణాలకు పంపిస్తున్నట్లు తెలియజేశారు. గణపతిని ప్రతిష్టాపన చేసినప్పటి నుండి ఇప్పటి వరకు ఈప్రాంత మహిళలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇంతకముందు 101నైవేద్యాలను సమర్పించి ఆరాధించారు. రకరకాల వంటకాలు చేసి ఒకే దగ్గర మూకుమ్మడిగా కూర్చొని సేవిస్తున్నారు. ప్రజల్లో ఉమ్మడి కలిమిడి కలిగి ఉండడం వలన ప్రజల క్రమశిక్షణ పెరుగుతుందని అన్నారు. పిల్లలు కూడా భక్తి భావాలు కలిగి ఉండి చెడు అలవాట్లకు దూరంగా ఉంటున్నారన్నారు. దీనివల్ల ప్రజలకు ఉపయోగపడుతుందని ఉదయం, సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి పూజ నిర్వహిస్తున్నారని తెలియజేశారు.

## గడప గడపకు బిజేపి సభ్యత్వం

**-కాటారంలో బిజేపి సభ్యత్వ హోరు**

*కాటారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*




గడప గడపకు బిజేపి సభ్యత్వంలో భాగంగా ఆదివారం కాటారం మండలకేంద్రంలో బిజేపి నాయకులు వ్యాపార సముదాయాల్లో కలియ తిరిగి బిజేపి సభ్యత్వం తీసుకోవాల్సిందిగా కోరారు. ప్రతి ఒక్క బిజేపి కార్యకర్తల సభ్యత్వం విషయంలో పటిష్టమైన సేవలు చేపట్టి కాటారం సబ్ డివిజన్ పరిధిలో అత్యధికంగా సభ్యత్వాలు చేసేలా ముందుకు సాగాలని అన్నారు. బిజేపి సభ్యత్వం విషయంలో ప్రజలు ఆదరిస్తున్నారని, ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్నారని అన్నారు. కాటారం మండలంలో సుమారుగా 4వేల సభ్యత్వాలు చేయాలని కమిటీ నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓబిసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూసాల రాజేంద్రప్రసాద్, ఫిలీం సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి,, ఓబిసీ మోర్చా మండల అధ్యక్షుడు జిల్లేల శ్రీశైలం యాదవ్, బిజేపి మండల కార్యదర్శి బొంతల రవీందర్, కొండ రాము, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాథునికి ఘనంగా పూజలు

**-భక్తి పారవశ్యంతో తూలతుగిన భక్తజనులు**

*మహాముత్తారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలకేంద్రంలో కొలువుధీరిన గణనాథుల వద్ద భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. గణపతి నవరాత్రుల్లో భాగంగా గ్రామాల్లో ప్రతిష్టించిన ఆదిదేవునికి పలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను సమర్పించారు. పిల్లపాపలతో పాటు పాడిపంటలు సమృద్ధిగా పండి సుఖసంతోషాలతో ఉండాలని ఆదిదేవున్ని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గణపతి భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా**

*పర్వతగిరి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*

వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం చదువుల పట్ల ప్రత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారదా సూచించారు. ఆదివరాం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని బాలికల వసతిగృహం, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రభుత్వం వెనుకబడిన బాలుర వసతి గృహాన్ని ప్రభుత్వం ఎస్సీ బలుర వసతి గృహాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.



పాఠశాలలో వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన కంప్లెంట్ బాక్స్ తాళాలను తీసి విద్యార్థులు పెట్టెలో వేసిన ఫిర్యాదులను కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యశారదా మాట్లాడుతూ భోజనం నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారని చెప్పారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ వెంకటస్వామి, వార్డెన్లు తదితరులు ఉన్నారు.




## యువత క్రీడా రంగంలో రాణించాలి

**-జంగా రాఘవరెడ్డి**

*ప్రభాతవార్త- సుబేదారి:*



యువత చదువులతో పాటుగా క్రీడా రంగంలో రాణించడం ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఆనందం, స్నేహాభావం పెంపొందుతుందని తెలంగాణ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ ఖోఖో అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా ఖోఖక్ష సంఘం ఆధ్వర్యంలో మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలు ఈ నెల 13 నుండి నేటి వరకు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమెటెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి విజేతలకు బహుమతులు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల బాలికల జట్టు అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర సంఘం బాధ్యులు న్యాయనిర్నేతలు కలిపి దాదాపుగా 400 మంది పాల్గొంటున్నారని తెలంగాణ ఖోఖక్ష సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి తెలిపారు. వీరందరికి చక్కటి వసతి, మంచి భోజన సౌకర్యాలు కల్పించి సహాయ సహకారాలు అందించిన శ్రీ సాయి మోడల్ హైస్కూల్ మల్లాపూర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. బాలికల విభాగంలో మొదటి నాలుగు స్థానాలలో ఆదిలాబాద్, నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్నగర్, విజేతలుగా బాలుర విభాగంలో ఆదిలాబాద్, రంగారెడ్డి, వరంగల్, మహబూబ్నగర్, జట్లు విజేతలుగా నిలిచాయి.

## ఐక్య ఉద్యమాలతో బీసీ హక్కుల సాధన

**-తెలంగాణ ఉద్యమకారుల వేదిక**

**చైర్మన్ ప్రొఫేసర్ కూరపాటి వెంకటనారాయణ**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



బీసీ హక్కుల సాధన కోసం కామారెడ్డి డిక్లరేషన్ అమలు సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటా సాధన కోసం కులాలకు మతాలకు అతీతంగా బీసీ హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రొఫేసర్ కూరపాటి వెంకటనారాయణ పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కేంద్రం ముస్లిం మైనార్టీ కమ్యూని హాల్లో అంజాద్బేగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమాలతోనే బీసీ హక్కుల సాధన ఉద్యమం చేయాలని అన్నారు. తెలంగాణ సాధించిన విధంగా బీసీ రిజర్వేషన్లు సాధించుకోవాలని, హైకోర్టు ఆదేశాలను ఆచరిస్తూ, చట్టాలలో ఇబ్బందులు లేకుండా 50 శాతం సీలింగ్ను తొలగించాలని తమిళనాడు, బీహార్, కేరళ, కర్ణాటకలో అధ్యాయనం చేసి అక్కడ అమలు చేసిన విధానాలే ఇక్కడ చేయాలని, నిష్పక్షపాతంగా బీసీ కమీషన్ పనిచేసే విధంగా ప్రభుత్వం వారికి స్వేచ్ఛనివ్వాలని తద్వారా బీసీల హక్కులను ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సకల కులాలకు కుల గణన ద్వారా న్యాం జరుగుతుందని సభా వేదిక మీద ఉన్నటువంటి నాయకులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ముస్లింలు కలిసి వచ్చిన విధంగానే ఎస్సీలు కూడా బీసీలకు మద్దతుగా కలిసి వచ్చి బీసీలకు రావాల్సినటువంటి రాజ్యాంగపరమైన హక్కులను సాధించే పోరాటంలో కలిసి వస్తే రేపటి రోజున బీసీలకు 50 శాతం పైనా వాటా, హక్కులు దక్కుతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రాంతి సంఘం అధ్యక్షులు అనిక్సిద్ధిక్, ఆలిండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్ష వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ గోదుమల కుమారస్వామి, సోమ రామ్మూర్తి, కొండ్రం నర్సింగరావు, సోమిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళ్లర్పించిన నాయిని

*హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*

సాంకేతిక రంగంలో విప్లవాలు సృష్టించి భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి భారతరత్న మోక్షగుండ విశ్వేశరయ్య అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి అన్నారు. ఇంజనీర్స్ డే (మోక్షగుండ విశ్వశ్వరయ్య జయంతి) సందర్భంగా ఎమ్మెల్యే హనుమకొండలోని వరంగల్ జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవి శ్రీనివాస్రావు, ధర్మ శ్రీనివాస్రెడ్డి, ఏ.కృష్ణారావు, ఈఈలు శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరస్తున్ని అరెస్టు చేసిన పోలీసులు

*హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



దేశవ్యాప్తంగా పెట్టుబడుల ముసుగుల్లో ప్రజలను నమ్మించి కోట్లల్లో సొమ్మును కాజేస్తున్న రాజస్థాన్కు చెందిన సైబర్ నేరగాన్ని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వరంగల్ కమీషనరేట్ విభాగానికి చెందిన వరంగల్ సైబర్ క్రైమ్ పోలీసులు శనివారం రాత్రి అరెస్టు చేశారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్కుమార్ వివరాలను వెల్లడిస్తూ రాజస్థాన్ రాష్ట్రం దేగానా పట్టణానికి చెందిన కాల్రామ్(33) గత కొద్ది రోజులుగా ఆన్లైన్లో పెట్టుబడి పెడితే అధిక వడ్డీ రూపంలో ఎక్కువ మొత్తంలో డబ్బును తిరిగి పొందవచ్చని దేశ వ్యాప్తంగా ప్రజలను నమ్మించి మోసం చేసి కోట్టల్లో డబ్బు కొల్లకొడుతున్న ఈ సైబర్ నేరగాడు దేశ వ్యాప్తంగా పన్నెండుకు పైగా నేరాలకు పాల్పడ్డారు. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో రెండు నేరాలకు పాల్పడ్డాడు. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో రెండు నేరాలకు పాల్పడడ్డాడు. నింధితుడు ఈ సైబర్ నేరస్తుడు ఇటీవల హనుమకొండ ప్రాంతానికి ఓ ప్రముఖ వైద్యుడుని నమ్మించి అతని ద్వారా ఆన్లైన్లో 21లక్షలు పెట్టుబడి పెట్టించి మోసం చేశాడు. సైబర్ నేగగాడి చేతిలో మోసపోయినట్లుగా గుర్తించిన సదరు బాధితుడు సైబర్ పోలీసులను ఆశ్రయించగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారుల ఉత్తర్వుల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో పోలీసులకు అందుబాటులో ఉన్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నింధుతుడి ఆచూకి కనుగొని ప్రత్యేక సైబర్ బృందం పోలీసులు నిన్నటి రోజున నింధితుడిని రాజస్థాన్లో అరెస్టు చేసి వరంగల్ పోలీస్ కమీషనరేట్కు తరళించారు. నింధితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్కుమార్, ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐలు చరణ్, శివకుమార్, ఏఏవో సల్మాన్పాషా, కానిస్టేబుళ్లు కిషోర్కుమార్, అంజనేయులు రాజుతో పాటు ఇతర సైబర్ విభాగం సిబ్బందిని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ఝూ అభినందించారు.

## నిమజ్జన వేళ ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

**-వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ఝూ**

*హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



వరంగల్, హన్మకొండ, కాజిపేట ట్రైసిటీ పరిధిలో వినాయక నిజమ్జనం సందర్భంగా నగరంలో శోభయాత్ర నిర్వహించబుడుతంది. కావున నగరంలో పెద్ద స్థాయిలో నిమజ్జనానికి విగ్రహాలను తరళించే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ట్రైసిటీ పరిధిలో వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్కిషోర్ఝూ వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా నేడు మధ్యాహ్నం 12గంటలనుండి రేపు 17 ఉదయం పది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**-శాయంపేట ఎస్ ప్రమోద్కుమార్**

*శాయంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



మండలంలోని గ్రామాల్లో సోమవారం జరిగే గణేష్ నిమజ్జనాన్ని ప్రజలందరు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ ప్రమోద్కుమార్ తెలిపారు. ఆదివారం పోలీస్టేషన్లో డీజే నిర్వాహకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ గణేషన నిమజ్జనంలో డీజేలకు ఎలాంటి అనుమతి లేదన్నారు. శాంతియుత భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన డిజె నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ యాక్టు కేసు నమోదు

*శాయంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సిహెచ్ ప్రమోద్కుమార్ అన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన దైనంపల్లి మల్లికార్జున్ మూడేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన వంగ కొమురమ్మ వద్ద 0.22 గుంటల వ్యవసాయ భూమి కొనుగోలు చేసి రాళ్లతో హద్దులు వేయించుకున్నాడు. అయితే దైనంపల్లి మల్లికార్జున్ కొనుగోలు చేసిన పక్కన చల్లా సాంబారెడ్డి, చల్లా భాస్కర్రెడ్డి, ఇద్దరు వ్యక్తుల భూమి ఉన్నందున దైనంపల్లి మల్లికార్జున్ను ఇక్కడ నీకు భూమి ఎక్కడిదిరా అసభ్య పదజాలంతో కులం పేరుతో తిట్టి రౌడి వాళ్ల మధ్యలో భూమి కొంటావారా అని వంగ కొమురయ్య నాటిన హద్దు రౌతును తొలగించారు. ఈ సంఘటనపై ఎస్సీ, ఎస్టీ కమీషన్ సంప్రదించి ఫిర్యాదు చేయగా ఎస్సీ ఎస్టీ కమీషన్ ఆదేశాల మేరకు ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి యాక్టుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# మండల వ్యాప్తంగా వినాయక విగ్రహాల వద్ద మహా అన్నదానం

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :*

గోవిందరావుపేట మండలంలో వినాయక విగ్రహాల వద్ద భక్త బృందాలు వాడ వాడలా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పసర రామాలయంలో ఆలయ ప్రాంగణలో రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ వరసిద్ది వినాయకునికి, ఆదివారం నాడు ఆగ్రో ఇండస్ట్రీస్, కాట్రగడ్డ సతీష్ బాబు సుధీర్ బాబులు, హనుమాన్ బిన్నీ రైస్ మిల్ గురుజాల సహోదరు రెడ్డి జీవన్‌ం జి.కృష్ణమూర్తిలు సహ సకుటుంబ సమేతంగా గణపతి సన్నిధిలో ఆలయ పూజారి డింగిరి రంగాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని దాతలుగా లక్ష్మీ గణపతి అగ్రో ఇండస్ట్రీస్, హనుమాన్ బిన్నీ రైస్ మిల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. అదేవిదంగా దాతలను రామాలయ కమిటీ సభ్యులను ఘనంగా శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముద్దబైన రాము, బుర్ర సురేందర్, జీవంజీ జనార్ధన్, బుర్ర వేణు, సంసత్ రాజు నాయక్, మడిపల్లి శ్యామ్, జాడి వెంకట్, దీపాకృష్ణ, అభిలాష్, గొంది కిరణ్, బచ్చు శ్రీనివాస్, కవీందర్, తత్తరి రాజు, రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పసర బొడ్రాయి వీధి, ఒకటవ రెండవ మూడవ నాలుగవ ఐదవ ఆరవ వార్డులలో తొమ్మిది నవరాత్రులను పురస్కరించుకొని వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక



పూజలు చేశారు. భక్తులకు అన్న ప్రసాద పంపిణీ చేశారు. పసర రాజీవ్ కాలనీలో రామాలయంలో కాలనీ వాసుల కమిటీ సభ్యులు ప్రతిష్టాపించిన గణనాథుడికి మాజీ జెడ్పిటీసి ఉప్పుతల కోటి ప్రత్యేక పూజలు నిర్వహించి. అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ, అన్ని దానాల కన్న అన్నదానం మహా గొప్పదని అన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. అన్నదాన కార్యక్రమంలో భక్తులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

-బాణాసంచా డీజేలకు అనుమతి లేదు

-నిమజ్జన ఏర్పాట్లకై పోలీస్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు

-ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

*వెంకటాపురం నూగూరు సెప్టెంబర్ 15( వెంకటాపురం అర్బన్):*

ములుగు జిల్లాలో సీసీ కెమెరాల ద్వారా నిమజ్జన ప్రాంతాలలో నిఘా వ్యవస్థ పర్యవేక్షణ జరుతుందని, గణేష్ నిమజ్జన శోభయాత్రను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ భక్తులను కోరారు. ములుగు జిల్లాలో ప్రజలందరూ గణపతి నవరాత్రి ఉత్స వాలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసుకోవడం జరిగిందని, అదే విధంగా నిమజ్జన కార్యక్రమాన్ని సైతం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ తెలియజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో విధులను నిర్వహిస్తుందని, నిమజ్జన కార్యక్రమానికి ములుగు జిల్లా వ్యాప్తంగా స్థానిక పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ముఖ్యంగా ముళ్లకట్ట గోదావరి బ్రిడ్జి వద్ద, ములుగు పట్టణంలో తోపుకుంట చెరువు, జంపన్న వాగు వంటి



ప్రధాన నిమజ్జన ప్రాంతాలలో డీఎస్పీ, సీఐ అధికారులను ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని, ఇతర గ్రామాలలో స్థానిక పోలీసులు ప్రజల సంరక్షణ కోసం అందు బాటులో ఉంటారని తెలిపారు. అంతే కాకుండా పెట్రో లింగ్ నిర్వహిస్తూ పర్యవేక్షించడం జరుగు తుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులు నిమజ్జన ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రజలదరూ గణేష్ నిమజ్జన శోభయాత్రను, భక్తి భావంతో శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ డాక్టర్ శభరీశ్ భక్తులకు తెలియజేశారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుటకు సహకరించాలి

*గార్ల, సెప్టెంబర్15 ప్రభాతవార్త:*




మండల కేంద్రంలో నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ వారితో సహకరించాలని ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ కోరారు. గణపయ్య నవరాత్రుల అనంతరం పాఖాల యేటి చెక్‌డ్యాం వద్ద నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాట్లను, తీసుకోవాల్సి న జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని నిమజ్జం చేయడానికి తీసుకోవాల్సి న జాగ్రత్తలు, ట్రాఫిక్ నియంత్రణలపై తీసుకోవాల్సి న ప్రత్యేక చర్యల గూర్చి సలహా, సూచనలు తీసుకోవడం జరిగిందని వారు పెర్కొన్నారు. మండలం లోని గణేష్ మండపాల కమిటీలు నవరాత్రులను మండపాల వద్ద భక్తిశ్రదలతో నిర్వహించాలని, నిమజ్జన కార్యక్రమానికి ఎటువంటి సంఘటనలు తావివ్వకుండా జాగ్రత్తలు వహించాలని, విగ్రహాలను వాహనాలలో తీసుకొచ్చేటప్పుడు ఎవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. విగ్రహాల శోభయాత్రలో బాణాసంచా కాల్చరాదని, డిజే సౌండ్‌సిస్టం లకు అనుమతులు లేవని నిబంధనలు అతిక్రమించితే డీజెలను సీజ్‌చేయడమే కాకుండా యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అకతాయి చర్యలకు పాల్పడి గొడవలకు పూనుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించి పోలీస్‌వారితో సహకరించాలని కోరారు.

# నిమజ్జన కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలి

*గార్ల, సెప్టెంబర్15 ప్రభాతవార్త:*



గణేష్ నవరాత్రుల ఉత్స వాలలో భాగంగా విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించి అత్యంత పటిష్టంగా నిర్వహించాలని డిఎస్పి తిరుపతిరావు ఆదేశించారు. గార్ల రాంపురం సమీపంలోని చెక్‌డ్యాం వద్ద నిర్వహించనున్న గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రదేశాన్ని ఆదివారం గార్ల బయ్యారం సిఐ రవికుమార్, గార్లఎస్సై జీనత్‌కుమార్, లతో కలిసి సందర్శించి పలు సూచనలు చేశారు. నిమజ్జన ప్రదేశంలో గుమిగూడకుండా సమీపంలోకి రానివ్వకుండా అందరిని దూరంగా ఉండేటట్లు చూడాలని, ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని, గజీతగాళ్ళను అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. విగ్రహాల శోభయాత్రలో ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. డీజేల సౌండ్‌సిస్టం లను అనుమతించరాదని, టపాసులు కాల్చడానికి అనుమతులు ఇవ్వరాదని సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొనేందుకు పోలీస్‌వారితో పూర్తిగా సహకరించి విజయవంతం చేయాలని ఉత్స వ కమిటీలు, ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, గ్రామపంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, సిబ్బంది దాసు, తదితరులున్నారు.




# రాజేశ్వర్ రావుపల్లె వినాయకుడి వద్ద అన్నదానం

అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పది

మేడారం ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ తండ రమేష్



**వెంకటాపూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** అన్ని దానాలలోకెల్ల అన్నదానం గొప్పదని మేడారం ట్రస్టుబోర్డు మాజీ డైరెక్టర్ తండ రమేష్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాజేశ్వర్ రావు పల్లె యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద తండ రమేష్, తండ సమ్మక్క దంపతులు భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. సుమారు 500 మంది భక్తులు రాజేశ్వర్ రావు పల్లె, పూసబేర్ల పల్లె గ్రామాల నుండి హాజరై భోజనం చేశారు. అలాగే మండలంలోని అందుగులమీది గ్రామంలో కూడా అన్నదానం చేసినట్లు తండ రమేస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు తండ నగేష్, అంతటి రాము, అంతటి మొగిలి, కాసాని శ్రీహరి, పెండ్యాల సలేంద్రం, దయ్యాల యాకయ్య, గాజర్ల సమ్మయ్య, గణేష్, చంద్రగిరి రాజయ్య, గౌని యాదగిరి పాల్గొనగా, తొమ్మిది రోజులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన వారిలో యువజన సంఘం నాయకులు పంజవేని రాజేశ్, ప్రణయ్, జి. వేణు, టి. రాంచరణ్, ఏ. గణేష్, టి. సిద్దు, ఏ.కమల్, పి. రాహుల్, పి. రాజేశ్, పి. శివ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ములుగు జాతీయ రహదారి ప్రక్కన పొంచి ఉన్న ప్రమాదం

*ములుగు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి ప్రక్కన ఉన్న దుకాణాలకు పోయే దారిలో డ్రైనేజీ పై ఎలాంటి పైకప్పులు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఏ మాత్రం ఆదరిస్తే అందులో పడిపోయే దుస్తితి నెలకొంది. గతంలో డ్రైనేజీ నిర్మాణం చేస్తున్న సమయంలో షాపు యజమాని కోర్టును ఆశ్రయించనట్లు తెలిసింది. ఏదీ ఏమైనా అధికారులు స్పందించి ప్రాణాంతకంగా ఉన్న డ్రైనేజీ పై సిమెంటు పైకప్పులు వేసి ప్రజలను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రమాద కరంగా జలగలంచ రోడ్డు

**వాహనాలు వేగంగా వెళ్లడమే కారణమనే ఆరోపణలు**
**పోలీసులు ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు**
**ప్రయాణికులకు తలనొప్పిగా మారిన ఇసుక లారీల రాకపోకలు**





**మేడారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** నిత్యం ప్రయాణికులతో రద్దీగా మారిన హైవే రోడ్డు ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు అక్కడక్కడా రోడ్డు కొట్టుకు పోయింది. తాడ్వాయి సమీపంలోని జలగలంచ వంతెన వద్ద కందకాలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. వంతెనపై రోడ్డుకు ఇరువైపులా వాహనాలు వెళ్తున్న క్రమంలో కందకాల వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని గ్రహించిన పోలీసు అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేశారు. నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం మూలంగా రోడ్డు మరమ్మతులకు నోచుకోవడం లేదు. పలు దఫాలుగా జలగలంచ రోడ్డు ప్రమాదకరంగా మారింది. గత ఏడాది నుండి ఇప్పటి వరకు పదే పదేగా రోడ్డు పాడవుతుంది. ప్రయాణికులు భయం గుప్పెట్లో ప్రయాణిస్తున్నారు. వాహనాలు వేగంగా వెళ్లడమే కారణమని ఆరోపణలు వస్తున్నాయి. రెండు రోజుల క్రితం రెండు ఇసుక లారీలు వేగంగా వెళ్తూ ఢీ కొన్నాయి.ముందు లారీ వెళ్లిపోగా, వెనుక లారీ క్యాబిన్‌లో డ్రైవర్ అందులోనే ఇరుక్కుపోయాడు. కాళ్లు, చేతులు విరగడంతో బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. అడవిలో రాత్రంతా క్యాబిన్‌లోనే గడిపాడు. ఇదిలా ఉండగా, మళ్లీ ఇసుక లారీలు వేగంగా వెళ్లడం, రావడం మొదలైంది. ప్రయాణికులకు తలనొప్పిగా మారింది. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జలగలంచ రోడ్డును శాశ్వత మరమ్మతు పనులు చేయించాలని కోరుతున్నారు.




# గణేష్ నిమజ్జనానికి పటిష్ట చర్యలు

**ట్రాఫిక్ ఆంక్షలు పాటించాలి**
**నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు**
**భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం జరుపుకోవాలి**
**ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ**



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో వినాయకుడి నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ అన్నారు. మండల కేంద్రంలోని పలు వినాయక మండపాల్లో ఏఎస్పి ఆదివారం సాయంత్రం సందర్శించి పలు సూచనలు చేశారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు ట్రాఫిక్ ఆంశలు పాటిస్తూ అధికారుల సూచనలు పాటించాలన్నారు. శోభాయాత్ర కొనసాగే మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీలు వీలైనంత త్వరగా సాయంత్రం లోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం వచ్చే భక్తులు అధికార యంత్రాంగం నిర్దేశించిన ప్రదేశం వరకే అనుమతి ఉంటుందని భక్తులు సహకరించి ప్రశాంత వాతావరణంతో పాటు భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవ కార్యమ్రాన్ని జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యమ్రంలో సిఐ శ్రీనివాస్, ఎస్ తాజుద్ధీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నదానానికి బియ్యం, నగదు అందజేత

*గార్ల, సెప్టెంబర్15 ప్రభాతవార్త:*



గణపతయ్య నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెద్దకిష్టాపురం గ్రామంలోని వినాయక మండపానికి అదేగ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాణోత్ భీముడు నాయక్ అన్నదానానికి బియ్యంతో పాటు నగదును కమిటికి అందజేశారు. మండల పరిధి పెద్దకిష్టాపురం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటి, కొత్తకాలనీ బాయ్స్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్యం నిష్టగా పూజలు నిర్వహిస్తుండగా ఆదివారం బాణోత్ భీముడు నాయక్ కుటుంబ సభ్యులు భక్తులు, కమిటి సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మండపం వద్ద అన్నదానం కోసం 1క్వింటా బియ్యంతో పాటు నిత్యవసర సరుకుల ఖర్చుల నిమిత్తం 1800 రూపాయలు నగదును కమిటి సభ్యులు అందజేయడం జరిగింది. అన్నదానానికి తమవంతు సహాకారం అందించినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు, కమిటిసభ్యులు, కాలనీబాయ్స్ కృతజ్ఞతలు తెలిపి స్వామివారి ఆశిస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆశించారు. ఈకార్యక్రమంలో గణేష్ కమిటి సభ్యులు సురభి, సంపత్, ధారావత్ విజయ్, గంగావత్ అరుణ్‌నాయక్, సుమన్, సాయి, యశ్వంత్, గౌతమ్, సనీల్, సాగర్. అశోక్, భరత్, తదితరులున్నారు.

# లక్ష్మీగణపతి దేవస్థానంలో మహాన్నదానం

*ప్రభాతవార్త- సుబేదారి:*



హనుమకొండలోని సుబేదారి ఎక్సైజ్ కాలనీలో గల శ్రీలక్ష్మీగణపతి దేవస్థానంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించింది. ఈ ఆలయంలో గల మహాగణపతికి విషేష పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది భక్తులు హాజరై మహాఅన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పూజారులు దినేష్ తదితరులు ఘనంగా నిర్వహించారు.

# మల్లిలారీలతో ఇబ్బందులు

**సిపిఐ నాయకులు ఆదరి**

*భీమదేవరపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :*



జాతీయ రోడ్డుకు మట్టిని తరలిస్తున్న లారీలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ నాయకులు ఆదరి శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం రోజున ప్రభాతవవార్తతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిపిఐ నాయకులు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలుకతుర్తి నుండి సిద్దిపేట జాతీయ రహదారి రోడ్డు పనులను కోసం మట్టిని లారీలతో డ్రైవర్లు మద్యం మత్తులో అధిక వేగంతో



ఇష్టారాజ్యంగా తరలిస్తుండగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్త చేశారు. అతివేగంగా వెళుతున్న లారీలతో దుమ్ముతోపాటు రోడ్డుపై గుంతలు పడడంతో ద్విచక్రవాహనాలతో వెళ్లే వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అన్నారు. పోలీస్ సిబ్బంది అప్రమత్తమై భారీ వాహనాలు నడిపే డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు. ఉన్నతాదికారులు స్పందించి భారీ వాహనాల అతివేగాన్ని కట్టడి చేయాలని లేకుంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని సిపిఐ నాయకులు హెచ్చరించారు.

# వరంగల్ చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

వరంగల్ చెరువుల పరక్షణ కోసం వాడ్రాను ఏర్పాటు చేయాల అమరవీరుల స్థూపం వద్ద విసికె పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిలుకల శ్రీనివాస్, ప్రొ.ఎర్రగట్టు స్వామిలు మాట్లాడుతూ వరంగల్ చెరువుల రక్షణ కోసం హైడ్రా తరహాలో వాడ్రాను ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కొండ్ర నర్సింగరావు మాట్లాడుతూ భద్రకాళి చెరవులు కట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డా.శేషు, సాయిని నరేందర్, చింతం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంజనీర్లను సన్మానించిన సోషల్ మీడియా అధ్యక్షుడు కేతిడి దీపక్‌రెడ్డి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



సాంకేతిక రంగంలో విప్లవాలు సృష్టించిన భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి భారతరత్న మోక్షంగుండా విశ్వేశ్వరయ్య అని హన్మకొండ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు కేతిడి దీపక్‌రెడ్డి అన్నారు. ఇంజనీర్స్ డే మోక్షంగుండ విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా హన్మకొండ 59వ డివిజన్‌లో ఇంజనీర్లు అజ్మీర శ్రీకాంత్, రవిలను హన్మకొండ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కేతిడి దీపక్‌రెడ్డి వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహా నగర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న అంజనీర్లను అభినందనలు తెలిపారు.

## గణేష్ నిమజ్జనం, శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరగాలి..

### జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

గణేష్ శోభాయాత్ర జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరగాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పటిష్ట చర్యలు చేపట్టామని, గణేష్ శోబాయాత్ర, నిమజ్జనం సందర్భంగా ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, పోలీసులు సూచనలను పాటించాలని ఎస్పీ తెలిపారు. గణేష్ నవరాత్రులు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయనీ, అలాగే గణేష్ శోభాయాత్ర, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రజలు సంతోషకరమైన ఆరోగ్యకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని, ఇప్పటికే పోలీసు శాఖ 300మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తుందని, గణేష్ నిమజ్జనం శోభయాత్ర ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. నిమజ్జనం చేసే చెరువులు, కుంటలు, నదుల వద్ద ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గణేష్ ఊరేగింపు సమయంలో గ్రామాల్లో విద్యుత్ తీగల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం కోసం కండిషన్‌లో ఉన్న వాహనాలు మాత్రమే గణేష్ శోభాయాత్రకు వినియోగించాలని అన్నారు. గణేష్ వినాయక ప్రతిమను ఊరేగించే వాహన డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలని, మద్యం తాగి వాహనం నడుపరాదని, తాగి నడిపితే చర్యలు తప్పని హెచ్చరించారు. ఈతరాని వారు ఎట్టి పరిస్థితుల్లో నిమజ్జన సమయంలో నీళ్లలో దిగకూడదని ఎస్పీ సూచించారు. నిమజ్జనం రోజున వాహనాలపై డీజేతో కూడిన మ్యూజిక్ సిస్టం వినియోగించకూడదని, అలాగే ఇతర మతాలను గాని, ఇతర వర్గాలకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని ఎలాంటి రెచ్చగొట్టే పనులు, వాక్యాలు చేయవద్దన్నారు. చిన్నారులను, వృద్ధులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకురావద్దని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఎస్పీ కోరారు. జిల్లాలో ప్రశాంతంగా శోభాయాత్ర నిమజ్జన నిర్వహణ కోసం ఇప్పటికే అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులతో పోలీసు అధికారులు సమావేశం నిర్వహించారని, ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, ఏదైనా సంఘటన జరిగితే నిర్వాహకులు వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు తెలియాలని అన్నారు. అలాగే ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలంటి వదంతులు, పుకార్లను నమ్మవద్దని ప్రజలను ఎస్పీ కిరణ్ ఖరే కోరారు.

## మొన్నటి వరకు ఎడతెరిపి లేని వర్షాలు నిన్నటి నుండి బానుడి ప్రతాపం



నల్లబెల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

గత పదిహేను రోజులు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో సతమతమైన ప్రజలకు వర్షాలు తగ్గాయని ఊపరిపీల్చుకుంటున్న తరుణంలో గత నాలుగు రోజుల నుండి మార్చి చివరి వారం ఏప్రిల్ నెలలోని మొదటి వారంలాగా 34 డిగ్రీల నుండి సుమారు 36 డిగ్రీల ఎండ వేడిని భానుడి ప్రతాపంతో చూపించడంతో ప్రజలు మధ్యాహ్నం బయటికి రావాలంటే ఆందోళన చెందుతున్నారు. దీంతో మండల ప్రజలు మొన్నటి వరకు వర్షాలు నిన్నటి నుండి బానుడి ప్రతాపమని పేర్కొంటున్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండు సెంటర్‌లో మధ్యాహ్నం 12గంటల వరకే సూర్యుని ప్రతాపంతో తీవ్ర ఎండ కనిపించడంతో బస్టాండు కూడలితో పాటు విదుల ప్రధాన రహదారుల గుండా జన సందోహం లేక నిర్మానుష్యంగా మారడంతో మండల ప్రజలు హవాక్కవుతున్నారు. గత మూడు రోజులుగా రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రకృతి విరుద్ధంగా వాతావరణం మారడం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో ఏమో అని మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఏదేమైనప్పటికి ప్రకృతిని మానవ జాతి కాపాడుకుంటేనే సమపాళ్లలో వాతావరణం అనుకూలంగా ఉంటుందని విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు మేదావులు పేర్కొంటున్నారు.

### ఆపద సమయంలో

## ప్రజలకు అండగా తహశీల్దార్ భగవాన్‌రెడ్డి

**వర్షాభావ ప్రాంతంలో విశిష్ట సేవలు**

**ప్రాణనష్టం జరుగకుండా అప్రమత్తమైన తహశీల్దార్**

**నీట మునిగిన కాలనీల్లోని ప్రజలను జెసిబి సాయంతో తరలింపు**

**మానుకోట తహశీల్దార్‌ను అభినందిస్తున్న మండల ప్రజలు**



మహబూబాబాద్, సెప్టెంబర్15, ప్రభాతవార్త:

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మహబూబాబాద్ జిల్లా అంతా జలమయం కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సకాలంలో స్పందించి ప్రజలకు మానుకోట తహశీల్దారు భగవాన్‌రెడ్డి అండగా ఉన్నారు. రాత్రికి రాత్రే భారీ వర్షానికి పట్టణంలోని అనేక కాలనీలో జలమయం కావడంతో భయాందోళనలో ప్రజలకు తహశీల్దారు ధైర్యం చెప్పి జెసిబిల సహాయంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ వర్షం నేపథ్యంలో మండలంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగకుండా అన్ని గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి నిరంతరం పర్యవేక్షిస్తూ విధుల్లో నిమగ్నమయ్యారు.

**-మానుకోట తహశీల్దారు భగవాన్‌రెడ్డి:**

గత కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షం నేనెప్పుడు చూడలేదని ఇలాంటి విపత్తు ఇదే మొదటిసారి అన్నారు. ఒక్క రాత్రికే కురిసిన భారీ వర్షానికి మున్సిపాలిటిలో అండర్ బ్రిడ్జి పూర్తిగా జలమయం కావడం, బందం చెరువు నీటి దాటికి రోడ్డు కొట్టుకపోవడంతో కలెక్టరేట్ కార్యాలయానికి రాకపోకలు బంద్ కావడం, మహబూబాబాద్ నుండి బయ్యారం వెళ్లడానికి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద నీరు చేరడం, నెహ్రూసెంటర్ నుండి పత్తి_పాకకు మధ్య వరద ఉధృతితో రోడ్డు కొట్టుకపోవడం, జమాండ్లపల్లి నుండి మహబూబాబాద్ మధ్య మున్నేరు వాగు ఉధృతి, మహబూబాబాద్ నుండి పూసపల్లికి మధ్య ఉన్న రాళ్లవాగు ఉప్పొంగడం, ఇటు మహబూబాబాద్ నుండి ముడుపుగల్ రోడ్డు మధ్య నీరు రోడ్డుపైకి చేరడం ఇలా జిల్లా కేంద్రం చుట్టూ నలువైపులా నీటి ఉధృతికి మానుకోట జిల్లాకేంద్రం జలదిగ్బంధంలో పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడగా వెంటనే స్పందించి రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ సంయుక్తంగా పలు కాలనీలు సీపిఐ కాలనీ, రామన్నపేట కాలనీ, జెసింగ్‌బోర్డు, న్యాయవాదుల కాలనీలో వరదలో చిక్కుకున్న కాలనీవాసులను జెసిబి సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. అంతేగాక మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు తెగిపోవడంతో పలు గ్రామాల్లో సుమారు 28ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. పట్టణంలో 61ఇళ్లలో నీరు చేరడం జరిగిందని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని అదేవిధంగా సిపిఐ కాలనీలో నాలుగు ఫీట్ల మేర నీరు చేరడంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. మండలంలోని అయోధ్య పెద్ద చెరువు, దామెరకుంట చెరువు, విఎస్ లక్ష్మీపురం చెరువులు తెగిపోవడం జరిగిందని, రజాలిపేట నల్లకుంట చెరువు 90శాతం తెగిపోవడంతో వెంటనే అప్రమత్తమై ఇరిగేషన్ శాఖ, రెవెన్యూశాఖల సమన్వయంతో జెసిబి సాయంతో మరమత్తులు చేపట్టడం జరిగిందన్నారు. ఇల్లులు కోల్పోయిన వారికి ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు. అన్నిశాఖల వారు పూర్తిస్థాయిలో సమకారం అందించడంతో మండలంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నామన్నారు. ఈ సందర్భంగా అకాల వర్షానికి వెంటనే స్పందించిన రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖలకు ఆయా కాలనీల వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### జిల్లాకేంద్ర గ్రంథాలయంలో

## తృటిలో తప్పిన ప్రమాదం..!

**గ్రంథాలయంలోని స్లాబు పెచ్చులూడి ధ్వంసమైన కుర్చీలు.. తప్పిన ప్రమాదం**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాకేంద్రంలోని గ్రంథాలయంలో స్లాబు పెచ్చులూడి తృటిలో పెద్ద ప్రమాదం తప్పిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... జనగామ జిల్లాలోని జిల్లాకేంద్ర గ్రంథాలయం అనలే శిథిల దశకు చేరుకుంది. ఉదయం వరకు విద్యార్థులు పెపరు పఠనానక్తులు, విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి వెళ్లారు. కాగా, జిల్లాకేంద్ర గ్రంథాలయంలోని విద్యార్థులు పక్కనే ఉన్నటువంటి లక్ష్మీ గణపతి దేవాలయంలో జరిగిన అన్నప్రసాద వితరణలో పాల్గొనేందుకు అక్కడికి వెళ్లి అక్కడే చాలాసేపు ఉండి ఆలస్యం కావడంతో స్టేషన్ బయటకు ఉన్న ఇతర గణపతి మండపాల వద్దకు వెళ్లి వచ్చేసరికి ఆలస్యమైంది. కాగా, ఇంతలో గ్రంథాలయంలోని స్లాబు కూలిపోవడంతో పెద్ద పెనుప్రమాదం తప్పినట్లయ్యింది. గ్రంథాలయంలోని స్లాబు మొత్తం పెద్దఎత్తున పెద్దపెద్ద పెచ్చులు కూలిపోవడంతో కిందనే ఉన్న కుర్చీలు ధ్వంసమైపోయాయి.



గణపతి మండపాల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా గ్రంథాలయంలోనే ఉన్నట్లయితే పెద్దప్రమాదం సంభవించి ఉండేదని, తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు విద్యార్థులు తెలియచేశారు. గణపతి విఘ్నాలు కల్పిస్తాడు.. విఘ్నాలు తొలగిస్తాడని ఏది చేసినా మన మంచికే అనేది ఈరోజు రుజువు అయ్యిందని మండపాల వద్ద అన్నప్రసాదంకోసం వేచి ఉండబట్టే విద్యార్థులు ప్రాణాపాయం నుంచి బయటపడినట్లయ్యిందని పలువురు వారి అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సంబంధిత గ్రంథాలయ అధికారులు శిథిలదశలో ఉండే గదులలోనికి ఎవరిని కూడా వెళ్లనీయవద్దని తెలియచేశారు.

## గుట్టుచప్పుడు కాకుండా గుట్కాదందా..!

### కిరాణ-పాన్‌షాపుల్లో అమ్మకాలు..!!



రఘునాథపల్లి, ప్రభాతవార్త :

ప్రభుత్వం నిషేధిత గుట్కా ప్యాకెట్లు, పొగాకు ఉత్పత్తులైన అంబర్, ఆర్‌ఆర్‌లను రఘునాథపల్లి మండలంలోని పాన్‌షాపు నిర్వాహకులు లాభాపేక్షతో గుట్టుచప్పుడు కాకుండా దందాను కొనసాగిస్తున్నారు. దీనిపై ఓ వైపు ఇప్పటికే పోలీసులు పలుచోట్ల దాడులు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తున్నాకూడా వీరి వైఖరి మారడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా ఒక ఎత్తైతే మండలకేంద్రంలోని కొన్ని కిరాణాషాపుల్లో ప్రభుత్వ నిషేధిత గుట్కా, అంబర్, ఆర్‌ఆర్ తదితర పేర్లుగల ప్యాకెట్లను గుట్టుచప్పుడు కాకుండా అమ్ముతున్నట్లు సమాచారం. పోలీసులు వీటిపై కూడా దృష్టిసారించి దాడులు నిర్వహిస్తే గాని అమ్మకాలు ఆగేలా లేవని పలువురు అంటున్నారు. ముఖ్యంగా గుట్కా, అంబర్, ఆర్‌ఆర్ వంటి ప్యాకెట్లపై ఒక్కో ప్యాకెట్ అమ్మితే సులభంగా పది రూపాయలు లాభం రావడంతో పాన్‌షాపు నిర్వాహకులు పోలీసుల కళ్లుగప్పి వీటిపై మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తుంది. ఇలా రోజుకు ఎంతోమంది గుట్కా, అంబర్, ఆర్‌ఆర్‌లకు బానిసలుగా మారి అధిక డబ్బులు వెచ్చించి అటు ఆరోగ్యంతోపాటు ఇటు జేబులు సైతం గుల్ల చేసుకుంటున్నారు. ఇంకో విషయం ఏమిటంటే కొంతమంది అమ్మకం దారులు పోలీసులకు దొరికినా పర్వాలేదు కేసుపెట్టి కోర్టుకు పంపిస్తారు. అక్కడ మహా ఐతే ఫైన్ కట్టి బయటకు రావచ్చులే అనే ఆలోచనలో కూడా ఉన్నారంటే వారు ఎంతకు తెగించారో అర్థమవుతుంది. ఈ దందా ఇలాగే కొనసాగితే పోలీసులు అభాసుపాలు అయ్యే అవకాశం కూడా లేకపోలేదు. కాబట్టి దీనిపై పోలీసు అధికారులు దృష్టిసారించి ప్రభుత్వ నిషేధిత గుట్కా పొగాకు ఉత్పత్తులు అమ్మే వారిపై దాడులు నిర్వహించి పట్టుబడిన వారిపై కఠిన చట్టాలు అమలు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# చెరువుల వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

## కలెక్టర్, బల్దియా కమిషనర్

## సమర్థ నిర్వహణకు సంబంధిత అధికారులకు సూచనలు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కమిషనర్ సంధ్యారాణి సంబంధిత శాఖ అధికారులతో కలిసి ఆదివారం వరంగల్ పట్టణంలోని ఉర్సు, చిన్నవడ్డెపల్లి చెరువులతో పాటు గణేష్‌నిమజ్జన ప్రాంతాల చెరువుల వద్ద ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. సోమవారం గణేష్ ప్రతిమలు నిమజ్జనం చేసే చెరువులను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి నీటి పారుదల, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, విద్యుత్, స్థానిక పోలీసు అధికారులతో నిమజ్జన చెరువులను పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో కలెక్టర్ కమిషనర్ సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. ముఖ్యంగా నిమజ్జన జరిగే ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన లైటింగ్, క్రేన్లు, సిబ్బంది నియామకం, విద్యుత్ ఏర్పాట్లు, బారికేడ్ల నిర్మాణం, తెప్పల ఏర్పాట్లపై కలెక్టర్ కమిషనర్ అధికారులతో చర్చించి ప్రజలకు నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా సంబంధిత అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు.








# మన అగ్రిటెక్ సంస్థలో జాబ్‌మేళా

## మహిళా నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి

## ఎండి పాశికంటి రమేష్






**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

ఉమ్మడి జిల్లాల రైతాంగానికి ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ నూతన ఒరవడితో వ్యవసాయం చేయడానికి అత్యాధునిక పరికరాలను పరిచయం చేస్తున్న మన అగ్రిటెక్ సంస్థలో జాబ్స్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ పాస్ అయిన మహిళలు గ్రామానికి చెందిన ఓ మహిళకు ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్టు మన అగ్రిటెక్ సంస్థ ఎండి రమేష్ తెలిపారు. వ్యవసాయం ఆధునీకరణ చేయడమే లక్ష్యంగా చేసుకుని మన అగ్రిటెక్ సంస్థ ఎనుమాముల మార్కెట్ వరంగల్ ద్వారా రైతులకు అవగాహనతో పాటు రైతులకు అత్యంత కీలకమైన వ్యవసాయానికి సంబంధించిన సమాచారం అందించడం కోసం గ్రామానికి ఒక అభ్యర్థి పార్టు టైం లేదా ఫుల్ టైం కోసం మంగళవారం ఈ నెల 17వ తేదీ నుంచి శనివారం 21వ తేదీ వరకు అభ్యర్థుల ఎంపికలు జరుగుతున్నాయని ఈ అవకాశాకన్ని నిరుద్యోగ మహిళలు సద్వినియోగం చేసుకోగలరని ఎండి రమేష్ తెలిపారు. ఇందుకు అభ్యర్థుల అర్హత ఇంటర్ పాస్, ఏజ్ 35 సంవత్సరాల లోపు, టచ్‌ఫోను తప్పనిసరి, సేమ్ విలేజ్ అయి ఉండాలి, మహిళలకు మొదటి ప్రాధాన్యత, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, 2 పాస్ ఫొటోలు, బ్యాంక్ పాస్‌బుక్, ఒకసెట్ జిరాక్స్ అన్ని వెంట తెచ్చుకోవాలి. జీతం పార్టు, టైం, ఫుల్ టైం జాబ్‌ని బట్టి ఉంటుంది. సంస్థ నుంచి వచ్చే వాట్సాప్ కాల్ ద్వారా వచ్చే వ్యవసాయ సమాచారాన్ని ఆ గ్రామ రైతులకు తెలియజేస్తూ మోటివేషన్ చేయాలి. ఒక గ్రామానికి ఒకరికి మాత్రమే అవకాశం, ముందు వచ్చి సెలక్షన్ అయిన వారిని ఫైనల్ చేయబడును. అడ్రసు : అపరాల యార్డు ఎనుమాముల గ్రైన్ మార్కెట్ వరంగల్. కాంటాక్ట్ డబ్ల్యుడబ్ల్యు,డబ్ల్యు.మనఅగ్రిటెక్.కాం వెబ్‌సైట్‌లో కూడా సంప్రదించ వచ్చునని ఆయన తెలిపారు.

# వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

## రోజు వందలాది భక్తులకు అన్నదానం

## ప్రతిరోజూ ప్రత్యేక పూజలు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్‌లో దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం శాశ్వత అధ్యక్షులు సేవా భావం కలిగిన లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు గత 13 సంవత్సరాలుగా స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా 9వ రోజులు వర్తకసంఘం మహిళలచే కుంకుమ పూజ, సహస్రనామం నిర్వహించారు. అనంతరం ఆడెపు రవీందర్ మాట్లాడుతూ 13వ సంవత్సరాల నుంచి అన్నదాతల సహకారంతో నిత్యాన్నదానం 8 రోజులుగా సుమారు రోజుకు 450 మంది భక్తులకు భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు సాయంత్రం అల్పాహారం కూడా అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపడుకఉందామనే నినాదంతో ప్రతి సంవత్సం నవరాత్రుల్లో భారీ మట్టిగణపతి ప్రతిమనే ప్రతిష్టించడం జరుగుతుందని అన్నారు. ఈ గణపతి నవరాత్రుల్లో ప్రధాన కార్యదర్శి వీర రౌతు విజయభాస్కర్ రెడ్డి, కోశాధిఆకరి సిరుప మాధవ్ కుమార్, కానుగంటి ఆశోక్, ఆడెపు ప్రశాంత్, జగదీష్, క్యాటరింగ్ పరమేష్, అనపర్తి సునీల్ జక్కు రామకృష్ణ, నంది శశికుమార్, రాజు నిజాం తాళ్లపెల్లి పూర్ణచందర్, అంబాల రఘు, తాళ్లపల్లి రాజు, దొడ్ల సంతోష్, కె.విజయ్ కుమార్, మహిళలు ఆడెపు స్వరూప, ఉమాదేవి, విజయ, ఉష, శిల్ప, పద్మ, స్వర్ణలత, రాధిక, వనిత, మాధవి, దాతలు తదితరులు పాల్గొన్నారు.





# కోట చెరువులో గణేష్ నిమజ్జనం చేయద్దు

## వరంగల్ ఏసిపి నందిరాం నాయక్

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాల మేరకు సోమవారం కోటచెరువులో ఎవరూ గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేయవద్దని సూచిస్తూ ఇక్కడ నిమజ్జనం చేయాలనుకున్న గణేష్ విగ్రహాలను దేశాయిపేటలోని చిన్నవడ్డేపల్లి చెరువులో అదనంగా మరొక నాలుగు క్రేన్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే రెండో కట్టను కూడా లైటింగ్స్, రోడ్డు మరమ్మతుల తో పాటు ప్రత్యేక నిమజ్జన నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని గణపతి విగ్రహాలు చిన్నవడ్డేపల్లిలో, దేశాయిపేటలో నిమజ్జనం చేయాల్సి ఉంటుందని, ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను గౌరవిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీలు, భక్తులు ఎవరూ కూడా గణేష్ ప్రతిమలను కోటచెరువులో నిమజ్జనం చేసేందుకు రావద్దని చిన్నవడ్డేపల్లి చెరువులో మాత్రమే నిమజ్జనం చేసేందుకు పూర్తిస్థాయిలో బారికేడ్లు, లైటింగ్స్ రోడ్డుకు మరమ్మతులు జిడబ్ల్యుఎంసి సహకారంతో, ఎడి మైనింగ్ క్రేన్లు అదనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మార్పును భక్తులు ప్రజలు స్వాగతిస్తూ పోలీసులకు పూర్థిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కొండ చలువను చూసి భయం

## దోలనలో మత్స్యకారులు

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**

మండలంలోని దామెర గ్రామంలోని కొండ చలువ కలకలం రేపింది. చేపల కోసం పెట్టిన వలలో చిక్కిన భారీ కొండ చలువను చూసి మత్స్యకారులు, ప్రజలు, రైతులు భయాందోళన గురికాగా తీర దగ్గరికి పోయే చూసి సరికి మృతి చెందిన కొండ చలవను చూసి రైతులు, మత్స్యకారులు హమ్మయ్య అనుకున్నారు. వివరాలకు వెళితే దామెర గ్రామ రాజిరెడ్డి కుంట చెరువు మత్తడి నుండి చేపలు బయటికి వెళ్లకుండా ఏర్పాటు చేసుకున్న మత్స్యకారులు చేపల వలలో బారి కొండచలువ చిక్కి మృతిచెందింది. రైతులు బావుల వద్దకు వెళ్తూ మృతి చెందిన కొండచిలువ చూసి భయాందోళనకు గురి అయినా ప్రజలు మత్యుకారులు హమ్మయ్య అనుకున్నారు. ఈ సందర్భంగా రైతు అంబీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతులు, చాపలు పట్టే కార్మికులు, ప్రజలు విష పాముల నుండి భారీ కొండ చిలువల నుండి జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు.



# గణనాథులవద్ద సందడి చేసిన జబర్ధస్త్ ఫేం వెంకీ మంకీ

**పాలకుర్తి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలో గుడివాడ విఘ్నేశ్వర స్వామి మండపం,గజానన ఉత్సవ సమితి అన్నప్రసాద వితరణ కార్యక్రమం సందర్భంగా సినీ నటులు, జబర్దస్త్ ఫేం వెంకీ మంకీ ఆదివారం పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వెంకీ మాట్లాడుతూ తన డైరెక్షన్‌లో కొత్తసినిమా షూటింగ్ ఉందని, పాలకుర్తి ప్రాంతంలో తన మిత్రుడు మేడారపు సుధాకర్ పిలుపు మేరకు సోమేశ్వర దేవాలయం, వల్మిడి ఇతర లొకేషన్స్ చూస్తున్నామని తెలిపారు. పాలకుర్తి ప్రాంతంలో చక్కటి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, షూటింగ్‌కు అనువైనప్రాంతం అన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి ప్రజలతో ఫోటోసెషన్‌కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తాళ్లపల్లి నరేష్, గంగు రఘుశర్మ, కామారాపు సునీల్, రామకృష్ణ,మహేందర్, చిలుకమారి సోమేశ్వర్, భాస్కర్ పాల్గొన్నారు.



# లయన్స్‌సేవల ద్వారా లభించే సంతృప్తి వెలకట్టలేము

**-మాజీ గవర్నర్ లయన్ కన్న పరశురాములు**

*జనగామ టౌన్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*




లయన్స్‌క్లబ్ ద్వారా చేసే సేవా కార్యక్రమాల వల్ల లభించే సంతృప్తి వెలకట్టలేమని 320ఎఫ్ మాజీ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. శనివారం రాత్రి చార్టర్ అధ్యక్షుడు గూడ రాజబోస్ గృహ ఆవరణలో జరిగిన లయన్స్‌క్లబ్ జనగామ గ్రేటర్ నూతన కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతితిగా, ఇన్స్టలేషన్ అధికారిగా పాల్గొని వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ ప్రస్తుత అధ్యక్షుడు జి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాధికులైన దంపతులు సభ్యులుగా ఉన్న గ్రేటర్ క్లబ్ జిల్లాలో ఆదర్శ క్లబ్‌గా రాణించాలని, ఎం.జె.ఎఫ్. పురస్కార పొందిన చార్టర్ అధ్యక్షుడు రాజ్బోస్‌క్లబ్ పురోభివృద్ధికి కృషిచేస్తారని ఆకాంక్షిస్తూ క్లబ్‌తృతీయ కార్యవర్గం అధ్యక్షునిగా బూడిద శ్రీనివాస్, కార్యదర్శిగా వనమోజు శ్రీకాంతచారి, కోశాధికారిగా గునిగంటి రామకృష్ణ వారి కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ వేడుకలో పాల్గొన్న రీజియన్ చైర్మన్ లయన్ చందుపట్ల రవీందర్‌రెడ్డి నూతనంగా క్లబ్‌లో చేరినకొత్త సభ్యుడు మర్యాల రమేష్ చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన లయణిజం చరిత్ర పురోభివృద్ధి గురించి వివరించారు. ఈ వేడుకలో పాల్గొన్న పూర్వ రీజియన్ చైర్మన్ క్లబ్ విస్తరణ చైర్మన్ కుర్రెముల యాదగిరి మాట్లాడారు. నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తూ జోన్‌చైర్మన్ పజ్జూరి జయహరి, క్లబ్ చార్టర్ అధ్యక్షుడు గూడ రాజబోస్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

**-నూతన కార్యవర్గం..:** లయన్స్‌క్లబ్ జనగామ గ్రేటర్‌క్లబ్ అధ్యక్షుడిగా బూడిద శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎం.రమేష్, అంబటి అంజయ్య, కార్యదర్శిగా వి.శ్రీకాంత్‌చారి, సంయుక్త కార్యదర్శిగా బి.అలివేణిమంగ, కోశాధికారిగా గుణిగంటి రామకృష్ణ, లయన్స్‌క్వెస్ట్ చైర్మన్‌గా బిక్కి రవీందర్, డైరెక్టర్లుగా జి.వెన్నల, జి.రామనీల, సుదగాని సంజీవ, ఎండి.గౌస్, ఎ.నరసింహారెడ్డి, కె.శ్రీనివాస్, జి.జోజప్ప ప్రమాణస్వీకారం చేశారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

*జనగామ టౌన్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలో నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా పలువురు అనారోగ్య కారణాలతో నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కలిసి పరామర్శించారు. ఇందులో భాగంగా తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు పంతులు ప్రభాకర్‌ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కలిసి పరామర్శించారు. అదేవిధంగా జనగామ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి.అన్వర్ ఇటీవల మోకాలు శస్త్ర చికిత్స చేసుకుని విశ్రాంతి తీసుకుంటుండగా ఎమ్మెల్యే కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో జనగామ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి, 29వ వార్డు కౌన్సిలర్ దయాకర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మసి ఉర్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి మండపాల్లో కుంకుమ పూజలు, మహాఅన్నప్రసాద వితరణ

*రఘునాథపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*



మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగు తున్నాయి. ఈసందర్భంగా గణనాథుడికి రకరకాల నైవేద్యాలను స్వామివారికి భక్తులు సమర్పిస్తున్నారు. ఆదివారం మండలకేంద్రంలోని గల్లీయూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యూత్‌సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి కుంకుమ పూజ నిర్వహించి అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో యూత్‌సభ్యులు లక్ష్మీనారాయణ, సంతోష్‌కుఆర్, విజయ్‌కుమార్, సతీష్‌గౌడ్, అశోక్, అనిల్, రఘుచారి, ప్రశాంత్, రాజేష్, సంజయ్, లక్ష్మీన్,నాగరాజు, మహేందర్, నవీన్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

**-మేకలగట్టులో గణనాథునికి ప్రత్యేకపూజలు..:**

మండలంలోని మేకలగట్టులో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేషునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 38ఏళ్లుగా గణేష్ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పగిడిపల్లి కళ్యాణి సత్యనారాయణ దంపతులు అన్నప్రసాద వితరణకార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శేఖర్, ఎల్లయ్య, కనకరాజు, భరత్, కరుణాకర్, విజయ్‌కుమార్, రాజశేఖర్, రాకేష్, సతీష్, వినయ్ పాల్గొన్నారు.

# చెన్నూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*పాలకుర్తి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*

మండలంలోని చెన్నూరులో ఉన్నత పాఠశాలలో 2007-08టెన్త్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని పుస్కురి రమేష్ ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి పూర్వ ఉపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య, ఎంఎన్ఓ నారబోయిన యాకయ్య, రామ్మూర్తి, దేవదాస్, రవి, పీడీ వెంకటేశ్వర్లు, విద్యాదేవి జానకి, శోభ, ఊర్మిళ హాజరయ్యారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు ఎన్నో సంవత్సరాల తరువాత కలుసుకోవడంపట్ల గత స్మృతులను గుర్తుచేసుకుంటూ ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో విద్యార్థులు విజయ, పచ్చిమట్ల మధు, పాషా, సద్దాం, భాస్కర్, జిల్లా యాకన్న, పరుశరాములు, సతీష్‌చంద్ర, ప్రవీన్, అనిల్, మధు, శ్రీనివాస్, మంజుల, కవిత, చంద్రకళ పాల్గొన్నారు.



# కుక్కల స్వైరవిహారంతో భయాందోళనలో చిన్నారులు

*దేవరుప్పుల, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*



మండలంలోని వీధులలో కుక్కలు ప్రజలను తీవ్ర భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి. గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్నపిల్లల నుంచి వృద్దుల వరకు సైకిళ్లు, ద్విచక్ర వాహనదారులను వెంబడించి పరుగులు పెట్టిస్తున్నాయి. వీధికుక్కల స్వైరవిహారంతో ప్రజలు రోడ్లవెంట వెళ్లాలంటేనే బెంబేలెత్తుతున్నారు. రాత్రివేళల్లో రోడ్లపైకి గుంపులుగా వచ్చి రోడ్లపై వెళ్లే ద్విచక్రవాహనదారులను నడిచి వెళ్లే వారిపై దాడులు చేస్తుండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. దేవరుప్పుల మండలకేంద్రంలో ఓ చిన్నారిని కుక్క కరిచి వారం రోజులు గడవకముందే మరోబాలుడిని కుక్కల దాడిలో గాయాలపాలయ్యాడు. మండలకేంద్రానికి చెందిన లొడంగి యాదగిరి కుమారుడు నవీన్ (12) వ్యవసాయ బావిదగ్గర మధ్యాహ్నా భోజనం చేస్తుండగా ఒక్కసారిగా వెనుక నుంచి వచ్చిన కుక్క బాలుడిపై దాడిచేసిందని, నవీన్ కేకలు వేయడంతో యాదగిరి అక్కడే ఉన్న కర్రతో కొట్టి నీళ్లు పోయగా ఆ కుక్క మరణించినట్లు తెలిపార. వెంటనే నవీన్‌ను మండలకేంద్రంలోని ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో స్థానిక ఆర్ఎంపీ వైద్యుని వద్ద ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుని సలహా మేరకు ఆంబులెన్స్‌లో జిల్లాకేంద్రంలోని ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

# నవయువత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

*దేవరుప్పుల, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*



మండలంలోని కడవెండి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు నవయువత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వి.రేణుక, వి.వేణు దాతల సహకారంతో అనప్రసాద వితరణకార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక నవరాత్రుల్లో భాగంగా నేడు తొమ్మిదవ రోజు సందర్భంగా బొజ్జగణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ గ్రామంలోని ప్రజలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు యూత్ అసోసియేషన్ సభ్యులు తెలియచేశారు. కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయ యూత్ ఆధ్వర్యంలో మహాఅన్నప్రసాద వితరణ

*జనగామ టౌన్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలోని వెంకన్నకుంటలోని శ్రీ ఆంజనేయ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నప్రనసాద వితరణ కార్యక్రమాన్ని యూత్ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈసందర్భంగా గణనాథునికి ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌నాయకులు గోదల వంశీధర్‌రెడ్డి, యూత్‌కమిటీ సభ్యులు పండుగ సాయి, నిమ్మ రాకేష్, మాటూరి శ్రీను, రాఘవుల మహేష్, మార్క ప్రవీణ్, ప్రశాంత్, ఇటుకల శంకర్, రాహుల్, ఫయాజ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన దేవస్థాన మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు

*పాలకుర్తి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :*

బీఆర్ఎస్‌పార్టీ మాజీ మండల ప్రధానకార్యదర్శి, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ మూల వెంకటేశ్వర్లు గౌడ్ తన బీఆర్ఎస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి జీపీ మాజీ సభ్యురాలు మూల రమాదేవితోకలిసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డిల సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా యశస్వినిరెడ్డి, ఝాన్సీ రెడ్డిలు వెంకటేశ్వర్లుకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు, పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు తెలిపారు. ఆయన వెంట చేరిన వారిలో రైతుసంఘం సమన్వయ కమిటీ కన్వీనర్ గూడ యాదగిరి గౌడ్, ఆర్ఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ పాముఆంజనేయులు, వెలమ సంఘం యూత్ నాయకులు అనుముల రాంబాబు, గౌడ సంఘం నాయకులు కమ్మగాని సురేష్‌గౌడ్, కమ్మగాని చుక్క వెంకన్న, యాకయ్య, సంపత్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీనాయకులు తాజామాజీ సర్పంచ్ వీమరనేని యాకాంతరావు, మొగుళ్ల కుమార్, పెనుగొండ రమేష్, కమ్మగాని యాకయ్య, అనుముల అంజిరావు, బండి కొండయ్య, బొమ్మిశెట్టి కుమార్ పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి

*నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని మదర్స్ లాండ్ ఇంగ్లీషుమీడియం పాఠశాల ప్రిన్సిపాల్ పాసికంటి రమేష్ అన్నారు. ఆదివారం నర్సంపేట పద్మశాలి గార్డెన్స్ ఆవరణంలో మహాగణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర ఓంప్రకాష్ ఆధ్వర్యంలో ఉత్సవ నిర్వహణ కమిటీ వారు మదర్స్‌లాండ్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్ విద్యార్థి విద్యార్థులచే క్లాసికల్ డ్యాన్సులు, కొరియోగ్రాఫర్ చిరంజీవి, జాని మాస్టర్, ఆధ్వర్యంలో నిర్వహించారు. నర్సంపేట మిమిక్రీ



కళాకారుడు బాబర్‌చే మిమిక్రీ కళా ప్రదర్శన నిర్వహించారు. నాట్య ప్రదర్శనలో పాల్గొన్న 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు షీల్డ్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పాసికంటి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు యోగా, కరాటే, కూచిపూడి, భరతనాట్యం, సామాజిక నాటకాలు, నేర్పిస్తున్నామని తెలియజేశారు. నిర్వాహకులు కామని రవీందర్, ప్రధాన కార్యదర్శి పర్శ శ్రీధర్, ముఖ్య సలహాదారులు కోదాటి గోపికృష్ణ, మార్త అశోక్, బొప్పరాతి సురేందర్, వెంగళ బిక్షపతి, అడ్డగట్ల చంద్రమౌళి, కందగట్ల రాజేందర్, వలస సత్యనారాయణర, వెంగళసదానందం, కోడూరు జంగ రవికుమార్, పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు వెలుదండి స్వరూప, ప్రధాన కార్యదర్శి కోదాటి అనిత, పర్శ సుమలత, కామని జ్యోతి, అడ్డగట్ల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి నర్సంపేటకు రావాలి

### -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

*నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలో వైద్య కళాశాల ఏర్పడటం ఒక చారిత్రాత్మక అంశమని దీని ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకావాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్యమంత్రికి లేఖ పంపారు. నర్సంపేట నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందిందని తన హయాంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించానని అన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని అభివృద్ధికి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలను పక్కకు పెట్టి నర్సంపేట అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## సబ్బుబిళ్లపై వినాయకుని ఆకృతి

*నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



ప్రస్తుతం వినాయకచవితి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో పలువురు మట్టి విగ్రహాలను, కర్ర, బంగారం లాంటి వాటితో విగ్రహాలను తయారు చేయడం పరిపేటిగా మారితే నర్సంపేటకు చెందిన వన ప్రేమి అవార్డు గ్రహిత లింకా బుక్ ఆఫ్ రికార్డు హోల్డర్ గోక రామస్వామి సబ్బు బిల్లపై గణపతిని చెక్కి నవరాత్రి ఉత్సవాలు జరుపుతూ అందరిని అబ్బూర పరుస్తున్నారు.

## దుగ్గొండి పిఆర్‌టియు మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక

*దుగ్గొండి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*





దుగ్గొం డి పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడిగా ఎంఎ అజీజ్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఆదివారం పిఆర్ టియు సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా పోలోజు బిక్షపతి, అసోసియేట్ అధ్యక్షుడిగా బీ.వీరన్న, మహిళా ఉపాధ్యక్షులుగా పద్మశ్రీ, కార్యదర్శిగా భానుమూర్తి, మహిళా కార్యదర్శిగా విజయలక్ష్మిలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి పూజరి సురేందర్, ఆధ్వర్యంలో ఎన్నిక జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంఎ అజీజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే విధంగా చేస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం పిఆర్‌టియు తోనే సాధ్యమవుతుందన్నారు. త్వరలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి ఎఇవో డిప్యూటి ఈవో, గైడ్ లెక్చరర్ పోస్టులు ఇప్పిస్తామని అన్నారు. ఉపాధ్యాయులకు మెరుగైన చికిత్సలు అందేవిధంగా హెల్త్ కార్డులు ఇప్పిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు 50 శాతం ట్రీట్‌మెంట్ పీఆర్‌సిని కూడా ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌గఫర్, రాజు, పరుపాటి సుధాకర్‌రెడ్డి, రవికిరణ్, మహేందర్, మార్త శ్రీనివాస్, విజయ్, రఘు, పెండెం భాస్కర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని నమజ్జనం శాంతియుత వాతావరణం జరుపుకోవాలి: ఎస్ఐ ప్రశాంత్‌బాబు

*నల్లబెల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

నేడు జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమం శాంతియుత వాతావరణంలో రాజకీయాలకు అతీతంగా భక్తీభావంతో నిమజ్జనం జరుపుకోవాలని స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌బాబు మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనంలో భాగంగా శోభయాత్రలు నిర్వహించే వారు ఎలాంటి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిర్వహించుకోవడంతో పాటు డీజిఎ సౌండ్లను ఉపయోగించరాదని ఆయన పేర్కొన్నారు. ఏవరైనా నిబంధనలను అతిక్రమించి డీజిఎ సౌండ్లను ఉపయోగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. నిమజ్జనం జరిగే చెరువుల ప్రాంతాలలో అధికారులు సూచించిన విధంగా నిమజ్జనం చేయడంతో పాటు పోలీస్ శాఖ, ఇతర శాఖల అధికారులకు సహకరించి సహాయం పొందాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం డిజిఎ సౌండ్స్ యజమానులకు వినాయక నిమజ్జన శోభయాత్ర సమయంలో డిజిఎ పెట్టరాదని అలా ఎవరికైనా డిజిఎ పంపిస్తే వారిపై ఉన్నతాధికారుల ఆదేశానుసారం కఠిన చర్యలు తీసుకోబడుతాయని ఆయన హెచ్చరించారు. డిజిఎ సౌండ్లకు రాష్ట్ర వ్యాప్తంగా అనుమతలు లేవని ఆయన తెలియజేశారు.

## శాంతియుతంగా నిమజ్జనం నిర్వహించాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 16న జరుగబోయే వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జగరకుండా చూసుకోవాలని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నిమజ్జనం సమయంలో ఆకతాయిలు గొడవలు చేసి ఎవరికైనా ఇబ్బంది పెడితే వెంటనే దగ్గర ఉన్న పోలీసులకు, 100కు కాల్ చేయాలన్నారు. నిమజ్జనానికి వెళ్లే ముందు పైన విద్యుత్ వైర్లను తప్పకుండా చూసుకోవాలన్నారు. మధ్యం సేవించి విగ్రహాలు తీసుకుళ్లే వాహనాలను నడుపకూడదన్నారు. నిమజ్జనం చేసే చోట విగ్రహాన్ని పక్కన ఉన్న సిబ్బంది, పోలీస్, రెవిన్యూ, పంచాయతీ కార్యదర్శులు ఇరిగేషన్, విద్యుత్ సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. శాంతియుతంగా నిమజ్జనం చేయాలన్నారు. డీజే సౌండ్స్‌ను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జనం రాత్రి 10.30 గంటల లోపే పూర్తి చేయాలన్నారు. మండల ప్రజలు పోలీసులకు ప్రభుత్వ అధికారులకు సహకరించాలన్నారు.

## ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహాన్నదానం

*ఖానాపురం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద ఆదర్శ యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వినాయకుని మండపం వద్ద ఆదివారం మహాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ రఘుపతి, ఎఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత దైవ భక్తి పట్ల ఆకర్షితులై ఉండాలని అన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడువాలని కోరారు. నేడు జరుగబోయే గణేష్ నిమజ్జన ర్యాలీలో అందరు ఎలాంఇ గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాన్ని పూర్తి చేసుకోవాలని అన్నారు.



# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## వినాయకులను దర్శించుకున్న టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్

*నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నర్సంపేట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులల్లో వినాయక మండపాల వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ పాల్గొని మహాఅన్నదానాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, ఓర్సు సాంబయ్య అలకుంట నాగులు, ఓర్సు శ్రీనివాస్, చింతల క్రాంతిరెడ్డి, నాడెం ప్రదీప్, గద్ద అఖిల్, వావిల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆకృతిలో వేపచెట్టు

*నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



పట్టణంలోని శివాంజ నేయ స్వామి దేవాలయంలో వేపచెట్టుకు వినాయకుడి ఆకృతి ఉండటంతో పలువురు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిత్యం దేవాలయానికి పూజకు వచ్చే భక్తులు అందులో ఉన్న వేపచెట్టును పరిశీలించగా వేపచెట్టు మొదట వినాయకుని ఆకృతి ఏర్పటంతో దానిని గమణించిన వారు సున్నం, పసుపు, బొట్లతో వినాయకుని ఆకృతిని నిర్మించారు. దీంతో ఇదేమి అద్భుతమంటూ పట్టణ ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గణపతి నవరాత్రులు కొనసాగుతున్న తరుణంలో శివాంజనేయస్వామి దేవాలయంలో ఇలాంటి ఆకృతి బయటపడటం పలువురిని ఆకర్షితులను చేస్తుంది.

## మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా మదన్మోహన్‌రెడ్డి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

నల్లబెల్లి మండల ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా మండలంలోని కన్నారావుపేట గ్రామానికి చెందిన కాసం మదన్మోహన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు గౌరవ అధ్యక్షులు దేవా సుధీర్‌బాబు, గోనె రాంబాబు, కారుకూరి శ్రీను, నాగెల్లి శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. ఆదివారం ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎన్నికల్లో సర్వ సభ్యులు ఏకగ్రీవంగా అధ్యక్షునిగా మదన్మోహన్‌రెడ్డిని ప్రధాన కార్యదర్శిగా ఎండి. ఖాజామైనోద్దిన్, కోశాధికారిగా మామిండ్ల శ్రీనివాస్‌ను సూచించడంతో పిఎస్‌టిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వెంగలదాసు రమేష్, గోనె వీరస్వామి, అజ్మీర శోభన్, శానబోయిన అంబరేందర్, పెంతల ప్రమోద్, తిరుపతిరెడ్డి, సతీష్, కరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులు గణేష్ శోభాయాత్ర నిమజ్జనంలో నిర్లక్ష్యం వహించొద్దు

**-అధికార యంత్రాంగం సలహాలు, సూచనలు తప్పక పాటించాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

భక్తులు గణేష్ శోభాయాత్ర నిమజ్జనంలో నిర్లక్ష్యం వహించవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరన రాహుల్ శర్మ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండే కాకుండా వరంగల్, ములుగు జిల్లాల నుండి విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అధికార యంత్రాంగం సలహాలు, సూచనలు తప్పక పాటించాలని అన్నారు. పల్లె, పట్టణాల పరిధిలో కొలువుధీరిన గణనాథుల నిమజ్జనానికి కాళేశ్వరం గోదావరి ఘాట్ వద్ద పటిష్ట ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. మండలపాల నిర్వాహకులు తమతో వచ్చే భక్తులను తీసుకెళ్లడంతో పాటు వారిని తిరిగి క్షేమంగా ఇంటికి చేర్చే వరకు బాధ్యతగా వ్యవహరించాలని, ఏదేని చిన్న సంఘటన జరిగినా దానిని సామరస్యంగా పరిష్కరించేలా చూడాలన్నారు. 9రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న అనంతరం సోమ, మంగళవారాల్లో గంగమ్మ ఒడికి తరలనున్న గణనాథుల నిమజ్జన ఏర్పాట్ల పూర్తి పటిష్ట పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పల్లె, పట్టణాల్లో భక్తి పారవశ్యంతో ఆదిదుడిని పూజించారని, నవరాత్రి ఉత్సవాలు ముగియనుండడంతో సోమ, మంగళవారం జిల్లాలో వినాయక నిమజ్జనోత్సవ వేడుకలు జరుగనున్నాయి. జిల్లా నలుమూలల నుంచే కాక వరంగల్, ములుగు వంటి దూర ప్రాంతాల నుండి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం నిమజ్జన పర్యవేక్షణ ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.



ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..ఏటా కాళేశ్వరం వద్ద నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. ఈనేపథ్యంలో భక్తులు తగిన జగ్రత్తలు పాటిస్తూ నిమజ్జన ఉత్సవాలను ఆనందంగా ముగించేలా అధికారులకు, పోలీసులకు సహకరించాలని సూచించారు. పర్యవేక్షణకు జిల్లా అధికారులకు, పోలీసులకు సహకరించాలని విధులు కేటాయించినట్లు తెలిపారు. తగు జాగ్రత్తలు పాటిస్తే గణనాధుని నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవచ్చని పేర్కొన్నారు. విగ్రహాలను యంత్రాంగం నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జనం చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.

**-నిమజ్జనంలో భక్తులు పాటించాల్సిన అంశాలు..**

నిమజ్జన భోభాయాత్రలో గణనాధులను తీసుకెళ్లే వాహనాల డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరుగకుండా అనుభవజ్ఞులైన డ్రైవర్లను ఎంచుకుని వారికి తగిన సూచనలివ్వాలన్నారు. డ్రైవర్ మద్యం, మత్తు పానీయాలను, పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రైవర్ పక్కన, వాహనం ముందు భాగంలో ఎవరినీ కూర్చోనివ్వకూడదని, అలాగే ప్రతిమ వద్ద ఎక్కువ మంది ఉండకుండా చూసుకోవాలన్నారు. రహదారుపలై గుంతలు, విద్యుత్ తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

**-శోబాయాత్రలో జాగ్రత్తలు..**

ఉత్సవ కమిటీ బాధ్యులు, భక్తులు, పోలీసులసూచనలు పాటించాల న్నారు. శోభాయాత్రలో పూర్తిగా సంయమనన పాటించా లన్నారు. యువకులు ఎలాంటి ఉద్వేగాలకు గురవకుండా క్రమపద్ధతి పాటించాలన్నారు. విగ్రహాలను మండపం నుంచి వాహనం పైకి చేర్చే సమయాన విద్యుత్ తీగల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. సెట్టింగుల సమీపంలో బాణాసంచాలు పేల్చకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**-నిమజ్జన సమయంలో..**

నిమజ్జన సమయంలో అధికార యంత్రాంగం ఏర్పాటు చేసే క్రేన్లు, తదితర వాటి సమీపంలోకి వెళ్లకూడదన్నారు. పోలీసులు, నిమజ్జనం చేసే సదరు నిర్వాహకుల హెచ్చరికలు కాదని భక్తులు నీటిలోకి దిగేందుకు ప్రయత్నం చేయొద్దన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నీళ్లలోకి దిగకూడదన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు పూర్తిస్థాయిలో సామరస్య పూర్వక వాతావరణం ఉండేలా చూడాలన్నారు. నిర్వాహకులు శాంతి,, సామరస్యపూర్వకంగా ఉండాలని, ప్రధానంగా ఊరేగింపు సమయంలో అధ్యాత్మిక చింతన ప్రజ్వరిల్లేలా మన సంస్కృతి, సంప్రదాయాల భక్తి పాటలు, నీత్యాలు, కోలాటాలు పెట్టుకోవాలన్నారు. విగ్రహాలను తరలించే వాహనాల కండీషనన సరిగా ఉండేలా చూడాలన్నారు. విగ్రహాలను ఘాట్ల వద్దకు రాకుండా వేరేచోట్లకు తీసుకెళ్లొద్దని, గుంపులుగా, పిల్లలతో రావొద్దని అన్నారు. ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా పోలీసు సిబ్బందికి సహకరించాలన్నారు. ఈటెలికాన్ఫరెన్స్‌లో నిమజ్జన పర్యవేక్షణ ప్రత్యేక అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండిలో మహాన్నదాన ప్రసాద వితరణ

దుగ్గొండి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బీసీ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి మండపం వద్ద బొటికె అనసూర్య సంజీవ దపంతుల ఆధ్వర్యంలో ఆదివారం మహాన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయినరాజ్‌కుమార్‌లు మాట్లాడుతూ దానాలలో మహాదానం అన్నదానం చాలా గొప్పదన్నారు. అనంతరం ఎస్ఐ వెంకటేశ్వర్లును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కక్కెర్ల ప్రమోద్‌కుమార్, కామిశెట్టి నరేష్, బీరబోయిన ఓంప్రకాష్, బొటికె సందీప్, మండల సంతోష్, మల్లికార్జున్, పవన్‌తేజా, కార్తిక్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో మహాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బ్యాగులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ స్వచ్ దుగ్గొండి వ్యవస్థాపక అధ్యక్షులు శానబోయిన రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, తోటకూరి నాగరాజు, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, గిన్నెభాస్కర్, సౌడారపు రవికుమార్, తోకటూరి శ్రీనివాస్, బీరం ప్రభాకర్‌రెడ్డి, రొట్టె రాజేందర్, చాంద్‌పాషా, గొల్లెన వంశీ, మేక రాజు, దండు అఖిల్, యూత్ సభ్యులు సురేష్, షరీఫ్, నరేష్, రాజు, వేణు, మహేందర్, నాగరాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

గార్ల, సెప్టెంబర్15 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో నూతన ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రతి ఉద్యమకారునికి వర్తింపచేసి సమస్యలను పరిష్కరిం చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ కన్వీనర్ కొమ్మరాజు జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక అమరవీరుల స్థూపంవద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కమిటి వేయాలని, 250గజాల ఇంటిస్థలం, గుర్తింపుకార్డులు మంజూరు, నెలకు 5వేల రూపాయల పెన్షన్, హెల్త్‌కార్డులు, బస్‌పాసులను ఇవ్వాలని, వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జెఏసి చైర్మన్ జడ సత్యనారాయణ, భూక్య నాగేశ్వరావు, గుగులోత్ సక్రు, వజ్రం నాగేశ్వరావు, ఉద్యమకారులు షేకన జానిమియా, సిహెచ్ వెంకట్, పిల్లలమర్రి వీరస్వామి, ఏసుమల్ల రాజశేఖర్, శ్రీను, మల్లిబాబు, గణేష్, రుక్మారావు, నాగాచారీ, సునిత, కామునిశ్రీనివాస్, తదితరులున్నారు.

# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## టీజేఎస్ ఆద్వర్యంలో సభ్యత్వ సేకరణ

భూపాలపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త

తెలంగాణ జన సమితి సభ్యత్వ నమోదు కార్యక్రమంను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివాంర సింగరేణి అనుబంధ కార్మిక సంఘం కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు కామెర గట్టయ్య హాజరై ప్రారంభించారు. 2018లో ప్రారంభమైన తెలంగాణ జన సమితి సకల జనుల సంక్షేమం కోసం, తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చటం కోసం ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో ఏర్పడిందన్నారు. తెలంగాణ ఆకాంక్షలకు విరుద్ధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా రాచరిక పోకడలను అనుగుణంగా పరిపాలన చేసినట్లువంటి గత బిఆర్ఎస్ ప్రభుత్వంను ఓడించటం కోసం ఉద్యమకారులను సకల జనులను ఏకం చేసి ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు పీక కిరణ్, నాయకుల పంబ రమేష్, పోనగంటి సతీష్, దాసారపు జనార్ధన్, నామాల శ్రీనివాస్, శ్రీధర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవం అర్ధరహితం

**సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న పాలకులు**

**భూపాలపల్లిలో సాయుధ పోరాట ర్యాలీ**

భూపాలపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించటం అర్ధరహితం అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా భూపాలపల్లి కోమురయ్య భవన్ నుండి బస్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు సీపీఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమితి ఆద్వర్యంలో ర్యాలీ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అద్యక్షతన జరిగిన సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కపట నాటకాలు ఆడుతున్నాయన్నారు. ఈనెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేందుకే అన్నారు. నైజాం వ్యతిరేక పోరాటంలో బీజేపీ పాత్ర ఏ మాత్రం లేదన్నారు. పైగా తెలంగాణ పోరాటాన్ని హిందూ, ముస్లీం మధ్య జరిగిన గొడవగా చిత్రికరించే ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ జండాలను ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, ఆ రోజు ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుతామని సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మోటపలుకుల రమేష్, కొరిమి సుగుణ, సోతుకు ప్రవీణ్‌కుమార్, మామిడాల సమ్మిరెడ్డి, క్యాతరాజు సతీష్, నూకల చంద్రమౌళి, నేరేళ్ల జోసఫ్, మాతంగి రాంచందర్, ఎం విజేందర్, శంకర్, జి శ్రీనివాస్, పోశం తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టులే సాయుధ పోరాట వారసులు

**-సిపియం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్15,ప్రభాతవార్త:



భూమి, భుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం ఆహర్నిశలు పోరాటాలు చేసిన కమ్యూనిస్టులే నిజమైన సాయుధ పోరాట వారసులని సిపియం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. ఆదివారం స్థానికు పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో సిపియం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ పోరాటం అని కీర్తించారు. కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలోనే ఈ పోరాటం జరిగిందన్నారు. భూస్వాములు, జమిందార్ల దోపిడికి వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటం నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబావుట ఎగురవేసిందన్నారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అట్టి భూమిని నిరుపేదలకు పంచాలన్నారు. దళిత గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కింద రూ.6లక్షలు, బిసిలకు రూ.5లోలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్నివర్గాల ప్రజలు పోరాటాల ద్వారానే హక్కులను సాదించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, నాయకులు గునిగంటి రాజన్న, రాజమౌళి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, హేమనాయక్, నాగన్న, సైదులు, శ్రీను, వెంకన్న, తోట శ్రీను తది తరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాజేందర్‌కుమార్**

కురవి,సెప్టెంబర్15,ప్రభాతవార్త:

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని కాంగ్రెస్ కురవి పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం మహాదానం అన్నారు. పలు గణపతి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలందరు సుఖసంతోషాలతో, పాడి పంటలతో అయురారోగ్యాలతో వర్ధిల్లాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుక్క నాగరాజు, లక్ష్మయ్య, ఆనందం, వీరన్న, ప్రశాంత్‌రెడ్డి, వీరన్న, వీరయ్య, రాజు, యాకరాజు, వీరన్న, లక్ష్మణ్‌నాయక్, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**-సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య**

మరిపెడ,సెప్టెంబర్15,ప్రభాతవార్త:

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో యువతీయువకులు ముందుకు సాగాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ప్రారంభించి మాట్లాడుతూ సాయుధ పోరాటం 1946న ప్రారంభమై 1951న ముగిసిందన్నారు. భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఈ పోరాటం సాగిందన్నారు. ఈ పోరాటంలో సోయాబుల్లాఖాన్, దొడ్డి కొమురయ్య, రావి నారాయణరెడ్డి, మల్లు స్వరాజ్యం అనేక మంది ఈ పోరాటంలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ ఉద్యమానికి బిజెపి మత రంగు పూసిందని దీన్ని సిపియం పూర్తిగా ఖండిస్తుందన్నారు. ఈ పోరాటంలో 4వేల మంది కామ్రేడ్లను కోల్పోవడం జరిగిందని అన్ని వర్గాల ఈ పోరాటంలో పాల్గొని గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నందిపాటి వెంకన్న, గుండగాని మధుసూదన్, కొండ ఉప్పలయ్య, కందాల రమేష్, వైయస్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీదేవి, ఇద్దాం, గణేష్, గోపి, ఎల్లయ్య, రాజు, ఉపేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బదిలీ అయినా గమ్య స్థానాలకు వెళ్లని ఉపాధ్యాయులు

**-పేద పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఉపాధ్యాయులు**

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్15,ప్రభాతవార్త:



జిల్లాకేంద్రంలోని గిరిజన సంక్షేమశాఖలో ఇటీవల జరిగిన సాధారణ కౌన్సిలింగ్ ద్వారా ఉపాధ్యాయులు,జూనియర్ అసిస్టెంట్లు బదిలీ అయి నెలరోజులు గడుస్తున్నా వారు బదిలీ అయిన ప్రాంతాలకు వెళ్లడం లేదని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖ అధికారి కాసులకు కుక్కుర్తి పడి బదిలీ అయిన వారు వెళ్లపోయినా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. దీంతో గిరిజన ఆశ్రమ పాఠశాలల చదువుతున్న విద్యార్థులు జీవితాలు అంధకారంలో పడుతాయన్నారు. ఇట్టి విషయంపై జిల్లా అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన లేదన్నారు. స్థానచలనం అయిన వారు వెళ్లకుండా జిల్లాకేంద్రంలోనే ఉండడం వెనుక ఆంతర్యం ఎంటని ఆయన ప్రశ్నించారు. వారం రోజుల్లో బదిలీ అయిన ప్రదేశాలకు వెళ్లకుంటే జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట భూక్య బాలాజినాయక్, జాటోతు వెంకన్న, హతిరాం, ధరావత్ రమేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ఎస్సైని కలసిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

కురవి,సెప్టెంబర్15,ప్రభాతవార్త:



కురవి ఎస్సైగా గండ్రాతి సంతీష్‌కుమార్ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఆదివారం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కోకన్వీనర్ జ్యోతిబసు సంఘం నాయకులతో కలసి మరాద్య పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జ్యోతి బసు మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడడంలో జిల్లాలో మొదటిస్థానంలో నిలువాలని కోరారు. మండలంలో అణగారిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేయాలన్నారు. మహిళలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో షీ టీమ్స్ ద్వారా పాఠశాలలు, వసతి గృహాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కొలిపాక వీరేందర్, భరత్, రఘు, రాము, వినయ్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచింది

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి**

కురవి,సెప్టెంబర్15,ప్రభాతవార్త



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1946 నుండి 1951 వరకు సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది ప్రాణాలు అర్పించారన్నారు. ఈ పోరాటంలో 10లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని, వేలాది గ్రామాలను విముక్తి చేశారన్నారు. ఇంతటి ఘనమైన చరిత్ర ఉన్న ఉద్యమానికి బిజెపి ప్రభుత్వం మతరంగు పులుముతుందని వారికి సరైన బుద్ధిచెప్పాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, పెద్ది శ్రీను, నాగేశ్వర్‌రావు, వెంకన్న, సరస్వతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**-1000మందికి అన్నదాన కార్యక్రమం**

మరిపెడ,సెప్టెంబర్15,ప్రభాతవార్త:



మున్సిపాలిటి కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 1000మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మరిపెడ పద్మశాలి సంఘం వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. ఆకలితో ఉన్నవారికి బుక్కెడు అన్నం పెట్టడం ఎంతో సంతృప్తికరంగా ఉటుందన్నారు. అన్నిదానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సూర్నపు సోమయ్యను పరామర్శించిన వెంకట్‌నాయక్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్15,ప్రభాతవార్త:



సిపియం పార్టీ ఐద్వా జిల్లా నాయకురాలు సూర్నపు సావిత్రి ఇటీవల మరణించడంతో ఆమె భర్త, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ సూర్నపు సోమయ్యను ఆదివారం టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్లు పోతరాజు రాజు, బుజ్జి వెంకన్న, పట్టణ ఓబిసి అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, విజయ్, రవికుమార్, రాజేందర్‌గౌడ్, కొత్త యుగందర్, వెంకన్న, పాషా, శ్రీధర్, సీతారాములు, రాజు, శంకర్, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్,సెప్టెంబర్15,ప్రభాతవార్త:

స్ఫూర్తి కుటుంబ తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని రవిచంద్ర కన్వెన్షన్ హాలులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వహకులు బాడీష వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావి భారత పౌరులను శక్తివంతంగా, ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు. శ్రీశ్రీశ్రీ గురు విశ్వ స్ఫూర్తి వారు గ్లోబల్ మానవతా స్ఫూర్తే ధ్యేయంగా జీవిత ఆశయంగా గడిపారని, వారిచ్చిన స్ఫూర్తితోనే ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, మెమోంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.వనజ, వెంకటేష్, శ్యామ్, డాక్టర్ రామారావు, రాధాకృష్ణ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజలపై గణపతి ఆశీస్సులు ఉండాలి : ఎమ్మెల్యే

*తొర్రూరు,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త*

పాలకుర్తి నియజకవర్గ ప్రజలపై గణపతి ఆశీస్సులు ఉండాలని,ఆయన ఆశీస్సులతోనే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రలోని కాంగ్రెస్ కార్యాలయంలో కా ంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుమారై మాన్వి పేరిట నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఎమ్మెల్యే ఎమ్మెల్యే భర్తా రాజారామోహన్ రెడ్డిలు ప్రారంభించారు.కాగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.డివిజన్ వ్యాప్తంగా సుమారు 2 వేల మందికి అన్నాదాన వితరణ చేశారు.రుచులతో కూడిన పసందైన భోజనాన్ని భక్తులు ఆరగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకింక్షించారు.గణనాధుని అనుగ్రహం ఉండాలని



తాను ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర ్యంలో నియోజకవర్గ పరిధిలో తలపెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు సఫలీకృతం అవుతున్నాయన్నారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహాకరించాలన్నారు.అందరూ భక్తి భావం పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత సాధ్యమన్నారు.అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విఘ్నేశ్వరుని ఆశీస్సులతో నియోజకవర్గంలోని అందరూ సుఖసంతోషాలతో అభివృద్ధి చెంది ముందుకు వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమస్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు మామిడాల తిరుపతిరెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యానాయక్,మున్సిపల్ చైర్మన్ మంగళలపల్లి రామచంద్రయ్య,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,రియాల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు,చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,పెదగాని సోమయ్య, నరేందర్ రెడ్డి,అచ్చిరెడ్డి,ప్రసాద్ రెడ్డి,కిషన్ యాదవ్,సధాకర్,వరప్రసాద్,మహిళ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు తండా రవి యాదవ్,ముద్దసాని సురేష్, మహేశ్వరి, అనిత,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి : సిఐటియు

*నెల్లికుదురు,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త*



మల్టీపరపస్ విధానాన్ని రద్దుచేసి,జివో నెం 51 విధానాన్ని సవరించి,జిపి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి సైదులు డిమాండ్ చేశారు.ఆదివారం స్దానిక విశ్రాంతి భవనంలో సిఐటియు మండల కమిటీ సమావేశం అధ్యక్షులు బొల్లం ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....సిఐటియు ఉద్యోగులు ప్రజలకు వరదలు వచ్చినా,కరోనా వచ్చిన ప్రజలకు ఏ అవసరం ఉన్నా తమతమ ప్రాణాలను లెక్కచేయక ప్రభుత్వ పనులను నిర్వర్తిస్తున్నారు.కానీ ప్రభుత్వాలు మారిన కార్మికుల బతుకులు మాత్రం మారటం లేదని,ఎంత కష్టపడ్డా ఉద్యోగాని గ్యారెంటీ లేకుండా పొయిందన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామి ఇచ్చందని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కార్మికులకు పెండింగ్ వేతనాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మారబోయిన శ్రీను,మయ్య రాము, యాకయ్య, వెంకటమ్మ,రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి

**-మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజకుమార్‌గౌడ్**

*మరిపెడ,సెప్టెంబర్15,ప్రభాతవార్త:*



గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజకుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ మండలంలోని పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగుపై నిర్మించిన వంతెన మరామత్తు పనులు చేపడుతున్నందున అక్కడ వినాయక నిమజ్జనం చేయరాదన్నారు. మున్సిపాలిటి ప్రజలు మాకుల వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఉన్న పెద్దచెరువులో నిమజ్జనం చేయాలన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహిం చడానికి తగిన భద్రతా చర్యలు చేపడుతున్నామని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

*చిన్నగూడూరు,సెప్టెంబర్15,ప్రభాతవార్త:*

మండలంలోని మంగోలిగూడెంకు చెందిన డెంకెల పద్మ(45) గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతుంది. జీవితంపై మనస్తాపం చెందిన ఆమె ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు భర్త, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. చిన్నగూడూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకం : ఎమ్మెల్యే

*తొర్రూరు,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త*

విద్యాప్రమాణాల పెంపులో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.ఆదివారం డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి ప్రోగ్రాం చైర్మన్ గా వ్యవహరించగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్ అధ్యక్షత వహించారు.కా ంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి,ట్రస్మా రాష్ట్ర



అధ్యక్షులు ఎస్.మధుసూదన్ లతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద బిడ్డలకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రైవేట్ పాఠశాలలు కృషి చేస్తున్నాయని కొనియాడారు.పేద బిడ్డలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడడంలో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకమన్నారు.ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు జారీ చేసే విషయపై సీఎంతో మాట్లాడతానని తెలిపారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల్లో 25 శాతం మందికి విద్యా హక్కు చట్టం కింద ఫీజు రీయంబర్స్మెంట్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని కోరారు.రాష్ట్రలో విద్యా పరిశోధన,అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకై ట్రస్మాకు ప్రభుత్వం ఐదెకరాల స్థలం కేటాయించాలని కోరారు.అక్కడ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ద్వారా నాణ్యమైన విద్య అందించడానికి వీలవుతుందన్నారు.ప్రైవేటు ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు అందించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,ఎంఈఓ జి.రాము,ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు,రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి,రాష్ట్ర సలహాదారు భూపాల్ రావు,గోపాల్ రెడ్డి,జిల్లా ప్రధాన సలహాదారు శంబారెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకట్ రెడ్డి,రాష్ట్ర ఈసీ మెంబర్ ఖలీద్ పాషా,జిల్లా కోశాధికారి అప్పారావు,జిల్లా కార్యదర్శి యాకాంతం గౌడ్,మండల అధ్యక్షుడు రమేష్, ట్రస్మా ప్రతినిధులు చిత్తలూరి సతీష్,నరేష్‌రెడ్డి, రవిందర్,కృష్ణ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## టిడిపి ఆధ్వర్యంలో నిత్యవసర సరులకుల పంపిణీ

*నెల్లికుదురు,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త*



ఇటీవల మండలంలో కురిసిన బారీ వర్షాలకు నీటి మునిగిన ఇండ్లతో నిరాశ్రయులైన రావిరాల గ్రామంలో వరుద బాదితులకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి బృందం గ్రామాన్ని సందర్శించి నిత్యవసర సరుకులను అందచేసినట్లు మహాబాద్ పార్లమెంట్ టిడిపి మాజీ అద్యక్షులు కొండపల్లి రాంచందర్‌రావు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధి బృందంతో కలిసి మాట్లాడుతూ....రావిరాల గ్రామాల ప్రజలు వరుదలకు తీవ్రష్ణం వాటిల్దిందన్నారు.గ్రామంలో నెలకొన్న తెగిన రొడ్లు,చెరువు కట్టను తక్షణమే మరమత్తులు చేపట్టి,రైతులకు రెండో పంటకు నీరు అందించాలని,పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందివ్వాలని,ఇండ్లు కూలిన బాదితులు ఇండ్లను మంజూరి చేయాలని,బాదితులకు ప్రభత్వం తక్షణ ఆర్దిక సహాకారం అందిందచి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బృందం నాయకులు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారపు వెంకటనారయణ,మాజీ నియోజకవర్గ ఇంచార్జీ సునిత మంగిలాల్,ఎస్సి,ఎస్టీ సెల్‌ల పార్లమెంట్ అధ్యక్షులు బానోతు హరికిషన్ నాయక్,కడారి ఐలయ్య,భూక్య సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన అధికారులు

**పాఠశాల ఆవరణ శుభ్రం**

*ఇనుగుర్తి,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త*




మండలంలోని కోమటిపల్లి గ్రామంలోని పాఠశాల ఆవరణలో కాలీ సీసాలు,సేకరించిన చెత్తాచెదారం పోయడంతో పాఠశాల ఆవరణం డంపింగ్ యార్డులా మారి చిన్నారులకు ఇచ్చిందిగా మారిన క్రమంలో ఆదివారం వార్త పత్రికలో ప్రచురితమైన పాఠశాల ఆవరణా..! లేన డప్పింగ్ యార్డునా..? అనే కథనానికి స్పందించిన గ్రామ జిపి అధికారి గ్రామపంచాయతీ సిబ్బందిని పురమాయించి పాఠశాల ఆవరణ శుభ్రం చేయడంతో గ్రామ ప్రజలు సంతోషిస్తున్నారు.

## బదిలీపై వెళ్ళిన ఎవో,ఏఈఓలకు సన్మానం

*ఇనుగుర్తి,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త*



మండలం లోని వివిధ గ్రామాల్లో విధులు నిర్వహించి బదిలీల్లో మరోచోటకు వెళ్ళిన ఏఈఓలను ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏఓ వెంకన్న,ఏఈఓ ఇనుగుర్తి టి మురళిని రైతులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానం నిర్వహించారు. ఈ కార్యమ్రంలో ఏఓ మహేందర్‌రెడ్డి,ఏఈఓ బాస్కర్,మాజీ రైతు కోఆర్టినేటర్ మంగ్యానాయక్,డైరెక్టర్ కొట్టం మహేందర్,మాజీ సర్పంచ్‌లు,ఎంపిటీసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాగణపతి హోమం

*గూడూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లిలోని హనుమాన్ గుడి వద్ద మండపం ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహాగణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఈనెల 7న వినాయకచవితి సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించి నిత్యపూజలు నిర్వహిస్తున్నారు. కాగా ఆదివారం కూడా నిత్య పూజలు నిర్వహించిన అనంతరం మహా గణపతి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బుడిగె సతీష్‌గౌడ్, మానస దంపతుల ఆధ్వర్యంలో మండపం వద్ద మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంపై ఆ గణపతి చల్లని చూపులు ప్రసరించి ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని తమ పూజల ద్వారా వేడుకున్నట్లు తెలిపారు. మహా గణపతి హోమం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

## శోభాయాత్రలకు ఉత్సవ కమిటీలే బాధ్యులు

*కేసముద్రం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపులో భాగంగా నిర్వహించే నిమజ్జన శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆయా ఉత్సవాల నిర్వహణ కమిటీలే పూర్తి బాధ్యత తీసుకోవాలని కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రాజు అన్నారు. డిజె సౌండ్స్ పెట్టవద్దని, బాణాసంచా పేల్చడం నిషేధమని, విద్యుత్ తీగలను, వచ్చేపోయే వాహనాలను గమనిస్తూ యాత్ర నిర్వహించాలని అన్నారు. శోభాయాత్రలో అశ్లీల నృత్యాలకు అవకాశం ఇవ్వొద్దని మత విద్వేశాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని తెలిపారు. శోభాయాత్రల్లో ఈ నిబంధనలను ఉల్లంఘించి వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానంగా నిమజ్జన సమయంలో చెరువులు, వాగుల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ సూచించారు.

## కల్వలలో గణపతికి ప్రత్యేక పూజలు

*కేసముద్రం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



మండలంలోని కల్వల గ్రామంలో అక్కడి శ్రీ వరసిద్ది వినాయక భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం సమీపంలో కొన్ని సంవత్సరాలుగా మహిళా భక్తుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తుండగా ఈ సంవత్సరం కూడా వేడుకలను ఘనంగా కొనసాగిస్తున్నారు. కాగా ఆదివారం నాటి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కేసముద్రంకు చెందిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ పాల్గొని గణపయ్యకు పూజలు నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణకు ప్రతి యేటా తన సహాయం తీసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమలో ఫౌండేషన్ ప్రతినిధులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వాలి

*కేసముద్రం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారిని తగిన రీతిలో ప్రభుత్వం సత్కరించాలని మండలంలోని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు డిమాండ్ చేసారు. కేసముద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో ఆదివారం మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా గుర్తించిన ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250చ.గ. ఇంటిస్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని, నెలకు రూ.25వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. అర్హతగల ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో చాగంటి కిషన్, గుగులోతు దస్రునాయక్, భట్టు శ్రీను, పింగిలి శ్రీనివాస్, షేక్ ఖాదర్, దండు శ్రీను, చిట్యాల వీరన్న, జనిగల వరమేశ్వర్, కొలిపాక వెంకన్న, మంద భాస్కర్, వేం నర్సింహారెడ్డి, మోహన్, వెంకటయ్య, అశోక్, కొమురయ్య పాల్గొన్నారు.

## పురుగులమందు తాగిన రైల్వే ఉద్యోగి మృతి

*కేసముద్రం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



అనారోగ్యం, అప్పుల బాధతో పురుగులమందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఓ రైల్వే ఉద్యోగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి కడబోయిన విజయ్‌కుమార్ (35) గత కొంతకాలంగా గుండె జబ్బుతో బాధపడుతూ అప్పుల బాధ భరించలేక ఈనెల 12న పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారైలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆదర్శయూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

*గంగారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దఎల్లాపురం గ్రామంలో ఆదర్శ యూత్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి గణేష్ మండపం వద్ద గ్రామానికి చెందిన తాళ్లపల్లి హరీష్, మాదారపు సంతోష్, జక్కుల కార్తిక్, జినుగొని రాజుల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. గణపతికి నిత్యపూజల అనంతరం నిర్వహించిన ఈ అన్నప్రసాద వితరణలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## డిజెలను సీజ్ చేసి కేసులు పెడతాం

*గూడూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



గణేష్ నిమజ్జన ఊరేగింపుల్లో డిజెలు పెడితే వాటిని సీజ్ చేసి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గూడూరు సిఐ బాబురావు అన్నారు. స్థానిక సిఐ కార్యాలయంలో డిజె నిర్వాహకులకు ఆదివారం ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. మండలంలోని ఏ గ్రామంలో కూడా నిమజ్జన ఊరేగింపుల్లో డిజెలు వాడవద్దని, అలా జరిగితే వెంటనే డిజె సౌండ్స్‌ను సీజ్ చేసి నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సందర్భంగా డిజె నిర్వాహకులను కౌన్సిలింగ్ తర్వాత గూడూరు తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు సిఐ బాబురావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జన వేడుకలు

*నెక్కొండ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



నెక్కొండలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో గణపతి నవరాత్రులను పురస్కరించుకొని ఆదివారం గణేష్ నిమర్జన మహిళల కోలాటాలతో, నృత్యాలతో నిమర్జన కార్యక్రమాలు నిర్వహించారు. నిమర్జనంలో భాగంగా మహా గణపతి లడ్డు ప్రసాదం వేలం నిర్వహించగా, అట్టి మహాలడ్డు ప్రసాదాన్ని చిదురాల సత్యనారాయణ రూ. 33116 రూపాయలు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దొడ్డ విజయ్, ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, సెక్రటరీ దుబ్బ నాగరాజు, క్యాషియర్ దొడ్డ నాగేష్, తాటిపల్లి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులచే ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*



పూర్వ విద్యార్థులచే ఉత్తమ ఉపాధ్యాయుడికి ఆదివారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జాగృతి విద్యానికేతన్ చైర్మన్ ఈగ సత్యనారాయణ విద్యారంగంలో చేసిన సేవలకు గాను ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఈ మేరకు అదే పాఠశాలలో చదివిన 1999-2000 పూర్వ విద్యార్థుల సమక్షంలో సత్యనారాయణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, సామాజిక వేత్త రతన్‌సింగ్‌ఠాగూర్, రచయిత శిల్పా జగదీష్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సుదర్శన్‌గౌడ్, వసంత సారంగం, పూర్వవిద్యార్థులు కాసుల రవికుమార్, నాంపల్లి కృష్ణమోహన్, దొంతి సతీష్‌గౌడ్, మహ్మద్ రఫీ, పింగిలి అశోక్, మంద రమేష్, హంద రామకృష్ణ పూర్వ విద్యార్థులు,పాల్గొన్నారు.

## బోధకులకు ప్రశంసా పత్రాలు

*గూడూరు/గంగారం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త*

గూడూరు మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు గునిగంటి శ్వేతశ్యాం, గంగారం మండలంలోని పెద్దఎల్లాపురం గ్రామానికి చెందిన అధ్యాపకుడు గుండగాని సతీష్‌లు తమ వృత్తిరీత్యా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా మహబూబాబాద్‌లోని ది సైంటిఫిక్ సైయింట్ స్ఫూర్తిహోం ఆధ్వర్యంలో అవార్డులు ప్రధానం చేసారు. ఉపాధ్యాయ దినోత్సవం నేపథ్యంలో ఈనెల 14న ఆ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరిద్దరిని శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేసారు. వీరు విద్యాబోధనతో పాటు సామాజిక అవగాహన గురించి అనేక విషయాలను విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ వారిని చైతన్య పరుస్తున్నారు. గుండగాని సతీష్ గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోటనీ అధ్యాపకుడుగా విధులు నిర్వహిస్తున్నాడు.

# గణపతి శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి

## జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

**మహబూబాబాద్, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** జిల్లాలో నేడు జరుగబోయే గణపతి నిమజ్జనం సందర్భంగా శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆదివారం ఎస్పి మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ నియమాలు కచ్చితంగా పాటించాలన్నారు. అధిక సౌండ్ వచ్చే డిజోలు, బాణాసంచా కాల్చడం వంటివి చేయకుండా చూడాలన్నారు. విగ్రహాలు తీసుకెళ్లే వాహనంపైకి మద్యం మత్తులో ఉన్నవారిని అనుమతించకూడదన్నారు. రెచ్చగొట్టే నినాదాలు చేయడం, మత స్థలాల వద్ద ఊరేగింపులను ఆపడం వంటివిని చేయరాదన్నారు. ప్రతి విగ్రహం వీలైనంత త్వరగా బయలుదేరాలని వాహనాలపై పరిమితికి మించి భక్తులు వెళ్లకూడదన్నారు. వాహనాలకు తగిన దారి ఉండేలా ఉత్సవ కమిటీ నిర్వహకులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకునేందుకు ముందస్తు ప్రణాళికలతో పోలీస్‌శాఖ అధికారులు అన్నిశాఖల అధికారులతో కలసి పనిచేయాలన్నారు. ప్రధానంగా నిమజ్జనం రూట్లలో సిసికెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇవి పూర్తిగా సిబ్బంది పర్యవేక్షలో ఉంటాయన్నారు. నిమజ్జనం రోజున ఆయా రూట్లలో విద్యుత్‌శాఖ, ఆర్ అండ్ బి, ఇతర



శాఖల సమన్వయంతో నిమజ్జనోత్సవం సాఫీగా సాగేలా చర్యలు చేపట్టామని గణేష్ నిమజ్జనం చేయుటకు భద్రతాపరమైన పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

# గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



**మహబూబాబాద్, సెప్టెంబర్15, ప్రభాతవార్త**

నేడు జరుగబోయే గణేష్ ఉత్సవ శోభాయాత్ర, నిమజ్జనంకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. ఆదివారం జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్, అధనపు కలెక్టర్ లేనిన్‌వత్సవ్‌టోప్పోలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్, శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీస్‌లు ముందస్తు ప్రణాళికతో ఉన్నారని, షెడ్యూల్ ప్రకారం గణేష్ నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేయుటకు సిబ్బంది వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. చెరువు వద్ద గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు, బోట్లను సిద్దంగా ఉంచామన్నారు. మున్సిపల్ పరిధి, గ్రామాల్లో సూచించిన చెరువుల్లో మాత్రమే నిమజ్జనం చేయాలన్నారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్, డిఎస్పి తిరుపతి, మత్స్యశాఖ అధికారి వీరన్న, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, విద్యుత్ డిఈ విజయ్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# వైకుంఠ దామమా... యమపాషమా...!

## పేరుకుపోయిన ముళ్ల చెట్లు, పిచ్చిమొక్కలు
## ఇబ్బంది పడుతున్న ప్రజానికం
## పట్టించుకోని గ్రామపంచాయతీ





**చెన్నారావుపేట, ప్రభాతవార్త**

శవాలకు దహన సంస్కారాలు చేశాక వారి ఆత్మలు స్వర్గానికి వెళతాయని బావించే వారికి తీరా వైకుంఠ దామానికి రాగానే అక్కడ సౌకర్యాలు దేవుడెరుగు యమపాషాన్ని తలపించేలా సమస్యలు నెలకొన్న దుస్థితి మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. గ్రామంలోని పాఖాల వట్టెవాగు సమీపంలో స్మశానవాటిక స్థలం ఉంది. చెన్నారావుపేట గ్రామంతో పాటు సమీపంలోని కట్టయ్యపల్లి వాసులు సైతం చనిపోయిన వారిని ఇక్కడే దహన సంస్కారాలు నిర్వహిస్తుంటారు.

### పేరుకుపోయిన ముళ్ల కంపలు, పిచ్చిమొక్కలు....

కాగా ఇట్టి వైకుంఠదామం ప్రస్తుతం సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. స్మశానవాటిక స్థలం ముళ్ల చెట్లు పిచ్చిమొక్కలతో, నిండిపోయిందని పలువురు వాపోతున్నారు. అడుగు వేసి అడుగు తీయలేని పరిస్థితి ఉందంటున్నారు. కేవలం రోడ్డు సౌకర్యం మాత్రమే ఉన్నప్పటికి మిగతా వసతులు లేవంటున్నారు. లోపల ఉన్న గదులు సైతం చిందర వందరగా అసౌకర్యాలతో ఉన్నాయంటున్నారు. అంతేగాక మినీ వాటర్ ట్యాంక్ పనిచేయక నిరుపేయోగంగా ఉందంటున్నారు. అంత్యక్రియలు ముగిశాక అక్కడ నిల్చునే పరిస్థితి



లేదంటున్నారు. ముఖ్యంగా మహిళలు పడరాని పాట్లు పడుతున్నారంటున్నారు. ఇక వర్షం వచ్చిందంటే అప్పుడు పడే బాదలు వర్ణనాతీతం అంటున్నారు.

### పట్టించుకోని గ్రామపంచాయతీ....

కాగా స్మశాన వాటిక సమస్యలతో అస్తవ్యస్థంగా ఉన్న గ్రామపంచాయతీ కానీ అధికారులు గాని, ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వైకుంఠ దామాల వద్ద ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రభుత్వం నిధులు మంజూరి చేస్తే ఇక్కడ మాత్రం అధ్వాన పరిస్థితి ఉందంటున్నారు. దీంతో అంత్యక్రియల కోసం వచ్చే వారంతా ఆ ప్రాంతాన్ని చూసి పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి స్మశానవాటికలో కనీస వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మెడికల్ కళాశాల నిర్మాణంతో విద్యా కేంద్రంగా విలసిల్లనున్న నర్సంపేట

## 19న ప్రారంభోత్సవానికి హాజరుకానున్న మంత్రులు

**నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే చారిత్రాత్మక పరంగా, రాజకీయ పరంగా గొప్ప నేపథ్యం కలిగిన నర్సంపేటలో వైద్య కళాశాల ఏర్పాటుతో విద్యా కేంద్రంగా విలసిల్లనున్నది. ఇప్పటికే విద్యాకేంద్రంగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న నర్సంపేటకు గత ప్రభుత్వ పాలనలో మెడికల్ కళాశాల మంజూరి కావడం జరిగింది. పనులను పూర్తి చేసుకొని 19న సంబంధిత మంత్రులతో ప్రారంభోత్సవానికి సిద్ధం అయింది. కళాశాల ఏర్పాటుకు అనుసందానంగా జిల్లా ఆసుపత్రిని కూడా ప్రారంభించుకోవడం ఎంతో హర్షనీయమని నర్సంపేట ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నర్సింగల్ కళాశాల కూడా మంజూరి కావడంతో విద్యార్థుల్లో ఎక్కడ లేని ఆనందం వెల్లివిరుస్తుంది.

పలు ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ పరంగా విద్యాసంస్థలు ఏర్పడి విద్యారంగంలో ఎంతో ఘననీయమైన అభివృద్ధి సాధిస్తున్న నర్సంపేట రాభోయే రోజుల్లో కూడా విద్యా, వైద్య పరంగా ముందుకు కొనసాగనుంది. పట్టణంలోని పాఖాల్‌రోడ్డు సర్వాపురం శివారులో ఓ దాత ఇచ్చిన భూమిలో రూపాయలు 183 కోట్లతో వైద్య కళాశాలతో పాటు జిల్లా స్థాయి ఆసుపత్రి భవనాలు నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం చక చక పనులు జరిపించేందుకు కృషి చేసి ఈ విద్యా సంవత్సరం నుండే ఎంబీబీఎస్ సీట్ల భర్తీ చేయించేందుకు కృషి చేస్తున్నారు. 2024-25 విద్యాసంవత్సరానికి 50 ఎంబీబీఎస్ సీట్లతో మెడికల్ కళాశాల ప్రారంభం కానుంది. ఇందుకు గాను ఇప్పటికే 16మంది ప్రొఫేసర్లు, 20మంది అసోసియేట్ ప్రొఫేసర్లు, 22 మంది అసిస్టెంట్ ప్రొఫేసర్లను కాంట్రాక్టు పద్దతిన నియమించారు. అదేవిధంగా 50 ఎంబీబీఎస్ సీట్లలో నాన్‌లోకల్ విద్యార్థులకు 7 సీట్లు కేటాయించగా రాష్ట్ర కోట క్రింద 43 సీట్లను కేటాయించారు. నాన్‌లోకల్ సీట్ల భర్తిలో ఇప్పటి వరకు ఒక విద్యార్థి మాత్రమే కళాశాలలో అడ్మీషన్ తీసుకున్నారు. ఇలా ఉండగా ఆంధ్ర, తెలంగాణ స్థానికతతో తెలంగాణ కోట కింద 43 లోకల్ సీట్లు ఇంకా భర్తీ కాలేదు.

వచ్చే సెప్టెంబర్ 30 వరకు కౌన్సిలింగ్ ద్వారా 40మంది విద్యార్థులు అడ్మీషన్ పొందాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా కళాశాలకు అనుసంధానంగా జిల్లా ఆసుపత్రిని సైతం ఏర్పాటు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసి అందుకు తగిన వైద్యులను సైతం నిర్మించారు. దీంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, నర్సంపేటను అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ అదేవిధంగా రూపాయలు 32 కోట్లతో త్రాగునీటి పనులకు కూడా శంకుస్థాపన ఇదే రోజు చేయనున్నట్లు తెలిసింది. విద్యా, వైద్య పరంగానే కాకుండా నర్సంపేట నియోజకవర్గంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం ఈ ప్రాంతంలో ఉన్న ప్రధాన సాగునీటి వనరు అయినా పాఖాల సరస్సును అభివృద్ధి చేసి ఆయకట్టు కింద ఉన్న కాల్వలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముందుకు సాగుతున్నారు. అటు వైద్య, విద్యా హబ్‌గా అభివృద్ధి చెందుతూనే వ్యవసాయ పరంగా కూడా నర్సంపేటను ముందుకు తీసుకుపోవాలనే సకల్పంతో దొంతి మాధవరెడ్డి అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం, ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్, ఖాజీపేట, దామెర, ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364